IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com
http://www.suryavastavam.in.

Truth of News
# సూర్య వాస్తవం
http://www.suryavastavam.in

ఆదివారం | 23 జూన్ 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 19
పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



తనను కలిసే ప్రతీ ఒక్కరికీ ఒక రాజ్యాంగ ప్రతిని బహుమతిగా ఇస్తున్న రాహుల్ గాంధీ...



# అయ్యన్న ఎంపికతో సభకు హుందాతనం

- సుదీర్ఘ రాజకీయ అనుభవంతో ప్రత్యేక ముద్ర
- గౌరవసభగా ఇక మంచి నిర్ణయాలకు ఆస్కారం
- రాజధాని, పోలవరం, నదుల అనుసంధానం జరగాలి
- అయ్యన్న నేతృత్వంలో సభలో మంచి నిర్ణయాలు తీసుకోవాలి
- స్పీకర్‌ను అభినందిస్తూ సిఎం చంద్రబాబు ప్రసంగం

అమరావతి,జూన్ 22 (సూర్య వాస్తవం) : ఎపి శాసనభ సమావేశాలు రెండోరోజు శనివారం స్పీకర్ ఎన్నికతో ప్రారంభం అయ్యాయి. స్పీకర్‌గా అయ్యన్న పాత్రుడి ఎన్నికను సభ్యులు అభినందించారు. ఆయన స్పీకర్‌గా ఇక సభను హుందాగా నడిపించాలని, గౌరవసభ ముందుకు తీసుకుని వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ క్రమంలో సిఎం చంద్రబాబు తొలుత మాట్లాడుతూ...అసెంబ్లీలో అత్యంత సీనియర్ సభ్యుల్లో అయ్యన్న పాత్రుడు ఒకరని అన్నారు. స్పీకర్‌గా అయ్యన్న ఎన్నిక అనంతరం ఆయన మాట్లాడారు. అందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం సంతోషమన్నారు. ఎన్టీఆర్ పిలుపుతో 25 ఏళ్ల వయసులో అయ్యన్నపాత్రుడు రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. 7 సార్లు ఎమ్మెల్యే, ఒకసారి ఎంపీగా ఎన్నికయ్యారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రిగా తెలుగు రాష్ట్రాల్లో ప్రత్యేక ముద్ర వేశారని కొనియాడారు. ఏ పదవి ఇచ్చినా వన్నె తెచ్చారని పేర్కొన్నారు. 66 ఏళ్ల వయసు ఉన్నా అయ్యన్న ఇప్పటికీ ఫైర్ బ్రాండే. నీతి, నిజాయతీ, నిబద్ధతను పుణికి పుచ్చుకొని రాజకీయాలు చేశారు. గత ఐదేళ్లుగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి



ఎనలేని కృషి చేశారు. ఆయనపై అనేక పోలీసు స్టేషన్లలో కేసులు పెట్టి వేధించారు. 23 కేసులు పెట్టినా రాజీలేని పోరాటం చేశారు. ఆయన చట్టసభకు రావడం అరుదైన గౌరవం. మనందరిపై పవిత్ర బాధ్యత ఉందని గుర్తుంచుకోవాలి. సమర్థంగా పనిచేస్తే గౌరవం దానంతట అదే వస్తుందని బాబు అన్నారు. ఎంతో పవిత్రమైన అసెంబ్లీని గత ప్రభుత్వం దెబ్బ తీసింది. 23 మంది గెలిచి అసెంబ్లీకి వస్తే చాలా ఇబ్బంది పెట్టారు. నా కుటుంబం గురించి ఇష్టానుసారం మాట్లాడారు. మైకు ఇవ్వకుండా చేసి అవమానపరిచారు. సీఎంగానే అసెంబ్లీకి వస్తానని ఆరోజే గట్టిగా చెప్పా. కౌరవ సభకు రాను.. గౌరవ సభకే వస్తానని స్పష్టం చేశా. రాష్ట్రంలోని ఆడపడుచులను అవమానించారు. సోషల్ మీడియాలో ఇష్టానుసారం

3లో

# 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు దస్త్రంపై తొలి సంతకం

**- రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్**

అమరావతి,జూన్ 22 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కొత్తగా 40వేల 336 వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తూ రాష్ట్ర ఇంధన శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ దస్త్రంపై తొలి సంతకం చేశారు. ఈమేరకు శనివారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో ఆయన వేద పండితుల ఆశీర్వచనాల మధ్య ఇంధనశాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా 40వేల 336 కొత్త వ్యవసాయ విద్యుత్ కనక్షన్లు మంజూరు చేస్తూ దస్త్రంపై తొలి సంతకం చేశారు. అలాగే ప్రభుత్వ

2లో



# అంతఃకరణ శుద్ధితో.. పార్టీ ఆఫీస్ బయటే డిప్యూటీ సీఎం ప్రజాదర్బార్





అమరావతి ప్రత్యేక ప్రతినిధి ( సూర్య వాస్తవం) : నాయకుడంటే గెలిచిన వెంటనే అద్దాలమేడలో కూర్చొని అడ్డు చెప్పేవాడు కాదు ప్రజల మధ్య నిలబడి వారి సమస్యలు పరిష్కరించేవాడు..... అదీ చెసి చూపించారు జనసేనని పవన్ కళ్యాణ్..... శనివారం నాడు మధ్యాహ్నం అసెంబ్లీ నుంచి తిరిగి మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన సందర్భంలో వివిధ ప్రాంతాల నుంచి తమ బాధలు చెప్పుకొనేందుకు వచ్చిన వారిని చూశారు. వెంటనే కాన్వాయి ఆపి ఆఫీస్ ముందు కుర్చీలు వేసుకొని బాధితులతో మాట్లాడి అర్జీలు తీసుకున్నారు. కొన్ని అర్జీలకి సంబంధించి అప్పటికప్పుడు అధికారులతో ఫోన్లో మాట్లాడారు.... ఇది చూసి ప్రజలు, అభిమానులు ఇదే నీ నుంచి కోరుకుంటున్నామని జయహో జనసేనని అంటూ జేజేలు పలుకుతున్నారు


# మీా అనుభవంతో సభకు హుందాతనం

**అందరిపాత్రుడు ఆయన అంటూ..లోకేశ్ అభినందన**



అమరావతి,జూన్ 22 (సూర్య వాస్తవం) :ఎప్పుడూ ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి అయ్యన్న. ఏడుసార్లు ఎమ్మెల్యేగా మీకు చాలా అనుభవం ఉంది. మీ నాయకత్వంలో అనేక మంచి పనులు జరిగాయి. నాకు ఎప్పుడూ సలహా కావాలన్నా మీతో సంప్రదించా. ఒకే పార్టీ.. ప్రజలే అజెండాగా ముందుకెళ్లిన వ్యక్తి అయ్యన్న. అనేక అక్రమ కేసులు పెట్టి వేధించినా ఆయన భయపడలేదని మంత్రి నారా లోకేశ్ అన్నారు. అయ్యన్నపాత్రుడు అంటే అందరి పాత్రుడని మంత్రి నారా లోకేష్ అన్నారు. స్పీకర్‌గా అయ్యన్నపాత్రుడు ఏకగ్రీవ ఎన్నిక అనంతరం శాసనసభలో లోకేష్ మాట్లాడుతూ.. ప్రజల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అయ్యన్న పాత్రుడని కొనియాడారు. 25 ఏళ్ల వయసులో మంత్రిగా ఎన్నికయ్యారన్నారు. 16 ఏళ్లు మంత్రిగా పని చేసిన అనుభవం అయ్యన్న పాత్రుడికి ఉందన్నారు. ఒకే పార్టీ.. ఒకే జెండా.. ప్రజల అజెండాగా ముందుకెళ్లిన నాయకుడు అయ్యన్నపాత్రుడని పేర్కొన్నారు. అయ్యన్న పాత్రుడిపై గత వైసీపీ ప్రభుత్వం కక్షకట్టిందని నారా లోకేష్ తెలిపారు. య్యన్నపాత్రుడిపై గత వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి వేధించిందని లోకేష్ గుర్తు చేశారు. రాజకీయాలు చూస్తూ పెరిగిన వ్యక్తిని తానని.. గతంలో సభ ఎంతో హుందాగా జరిగేదన్నారు. గత ఐదేళ్లు శాసనసభపై గౌరవం తగ్గేలా వైసీపీ వ్యవహరించిందన్నారు. సభ సంప్రదాయాలను గౌరవించేలా.. సభ ప్రతిష్ట పెరిగేలా సభ్యులను గైడ్ చేయాలని స్పీకర్‌ను లోకేష్ కోరారు. ప్రతిపక్ష హోదా లేకపోయినా.. సభలో ప్రతిపక్షం లేకపోయినా.. మనమే ప్రతిపక్షంగా ప్రజల పక్షాన పోరాడాలన్నారు. అయ్యన్నపాత్రుడిపై ఎన్ని కేసులు పెట్టినా ధైర్యంగా నిలబడి పోరాడారన్నారు. అయ్యన్నపాత్రుడి నుంచి నేర్చుకోవల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని నారా లోకేష్ అన్నారు.

# దేశవిదేశాలలో లేపాక్షి షోరూంలు ఏర్పాటు



అమరావతి,జూన్ 22 (సూర్య వాస్తవం) :నిర్లక్ష్యానికి గురైన లేపాక్షి హస్తకళలకు పూర్వ వైభవాన్ని తీసుకురావాలనే లక్ష్యంతో దేశవిదేశాలలో లేపాక్షి షోరూంలను ఏర్పాటు చేసి వంద కోట్ల రూపాయల విక్రయ టర్నోవర్ తో హస్తకళాకారులకు జీవనోపాధి కల్పించి ఆధునాతన కళాకృతులను వినియోగదారులకు అందించేల చర్యలు తీసుకోబోతున్నట్లు రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. లేపాక్షి హస్తకళాకృతులను పరిశీలించేందుకు శనివారం రాష్ట్ర చేనేత జౌళి బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత ఆంధ్రప్రదేశ్ హస్తకళల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విజయవాడ గాంధీనగర్ నందు గల లేపాక్షి ఎంపోరియంను సందర్శించి కళాకృతులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ గతంలో లేపాక్షి హస్తకళలు ఎంతో ప్రాముఖ్యత గుర్తింపును సంతరించుకున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 16 లేపాక్షి షోరూంలతో పాటు ఇతర రాష్ట్రాలలో 3 షోరూంలు ఏర్పాటు చేసి హస్తకళాకృతులకు మార్కెట్ సౌకర్యం కల్పించి వినియోగదారులకు అందుబాటులోకి

3లో

# కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జీఎస్టీ కౌన్సిల్ సమావేశం

**పలు రకాల రైల్వే సేవలకు జీఎస్టీ మినహాయింపు**




**న్యూఢిల్లీ :** ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన జీఎస్టీ కౌన్సిల్ 53వ సమావేశం ముగిసింది. దీనికి సంబంధించిన వివరాలను నిర్మలా సీతారామన్ వెల్లడించారు. సెక్షన్ 73 కింద విధించే జరిమానాలపై ప్రధానంగా చర్చించినట్టు వెల్లడించారు. జరిమానాలపై వేస్తున్న వడ్డీ ఎత్తివేయాలన్న ప్రతిపాదనలు వచ్చాయని తెలిపారు. సీజీఎస్టీ చట్టంలో సవరణలకు జీఎస్టీ కౌన్సిల్ ప్రతిపాదించిందని నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక, అన్ని కార్టన్ బాక్సులపై జీఎస్టీని 12 శాతానికి తగ్గించాలని నిర్ణయించామని చెప్పారు. ఆపిల్, ఇతర పండ్ల వ్యాపారులకు ఈ నిర్ణయంతో మేలు కలుగుతుందని, ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కశ్మీర్ లోని ఆపిల్ సాగుదారులకు లాభిస్తుందని అన్నారు. స్ప్రింకర్లపై జీఎస్టీని 12 శాతానికి తగ్గించాలని నిర్ణయించినట్టు వెల్లడించారు. ఈ నిర్ణయం వ్యవసాయరంగానికి ప్రోత్సాహకరంగా ఉంటుందని తెలిపారు. అల్యూమినియం, స్టీల్ పాల క్యాన్లపై, సోలార్ కుక్కర్లపై కూడా జీఎస్టీని 12 శాతానికి తగ్గించాలని నిర్ణయం తీసుకున్నామని నిర్మలా సీతారామన్ తెలిపారు. రైల్వే ప్లాట్ ఫాం టికెట్లు, రైల్వే శాఖ అందించే వెయిటింగ్ రూమ్ సేవలు, రిటైరింగ్ రూమ్ సేవలు, సామాన్లు భద్రపరుచుకునే సౌలభ్యం, రైల్వే శాఖ ప్లాట్ ఫాంలపై అందించే బ్యాటరీ ఆధారిత వాహన సేవలను కూడా జీఎస్టీ నుంచి మినహాయించనున్నట్టు తెలిపారు. ఇక, రేట్ రేషనలైజేషన్ మంత్రుల సంఘం చైర్మన్ గా బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరిని నియమించినట్టు నిర్మలా సీతారామన్ వెల్లడించారు.

# జిల్లాలో అతిసారం, డెంగ్యూ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు

## –డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్



ఏలూరు , సూర్యా వాస్తవం: శనివారం స్థానిక జిల్లా గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ రాజ్ సిబ్బందితో సీజనల్ వ్యాధులపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్ మాట్లాడుతూ ఓ.హెచ్.ఎస్.ఆర్ ట్యాంకులను క్రమం తప్పకుండా ప్రతి 15 రోజులకు ఒకసారి శుభ్రం చేయించి పంచాయతీ సెక్రటరీ ధ్రువీకరణ పత్రాన్ని అందజేయాల్సి ఉందన్నారు. అలాగే త్రాగునీటి శాంపిల్స్ సంబంధిత ల్యాబ్ నందు టెస్టింగ్ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలి అన్నారు. ఓ. హెచ్.ఆర్.ఎస్ ట్యాంక్ స్టైయిర్ కేస్ ప్యానల్స్ ఖాళీలు లేకుండా మరమ్మతులు చేయించాలన్నారు. ఈవోపీఆర్డి పంచాయతీ సెక్రెటరీ ప్రతిరోజు గ్రామాలలో పారిశుభ్రతను మానిటర్ చేయాలని ఆదేశించారు. ఏ గ్రామంలో చూసిన రోడ్ల వెంబడి చెత్త డంపింగ్ యార్డును తల్పిస్తుందని పంచాయతీ సెక్రటరీ పర్యవేక్షణ కొరవడిందన్నారు. పంచాయతి సెక్రటరీ, ఈఓపిఆర్డి ఏ ఏ ప్రాంతాల్లో చెత్త పోగుపడుతుందో గ్రహించి తరలింపుకు చర్యలు తీసుకోవాలన్నారు. పైపులైన లీకేజీలు అరికట్టకపోతే త్రాగునీరు కలుషితమయ్యి డయేరియా ప్రబలుతుందని వెంటనే లీకేజీలను అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఓ. హెచ్.ఆర్.ఎస్, ఎస్.ఎస్, పిడబ్ల్యుడి ట్యాంకుల నీటి నిల్వలను తరచు టెస్టింగ్ చేయించాలని, అలాగే గృహాల్లో వినియోగించే ట్యాంకులను కూడా టెస్టింగ్ చేయడంతో పాటు శుభ్రంగా ఉంచుకునేటట్టు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 31 వరకు "స్టాప్ డయేరియా కాంపెయిన్" నినాదంతో డయేరియా నియంత్రణపై ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగితుందని. స్టాప్ డయేరియా కాంపెయిన్ కార్యక్రమం విజయవంతం చేయడానికి జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ జిల్లాస్థాయిలో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసారని. ప్రత్యేక ప్రణాళిక ద్వారా డయేరియా నియంత్రణపై ప్రజల్లో అవగాహన కలిగించడం జరుగుతుందని అన్నారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు డయేరియా భారిన పడితే బాధితులకు సత్వరమే వైద్య సేవలు అందించడం జరుగుతుందని అయితే సీజన్ మారినందున ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం సమాచారం, అవగాహన, ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. శానిటేషన్, పరిసరాల పరిశుభ్రత, శుద్ధమైన త్రాగునీరు తదితర అంశాలలో పంచాయతీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ నీటి యాజమాన్య సంస్థ, విద్యా శాఖ సంయుక్త, వైద్య శాఖ ఆధ్వర్యంలో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలతో తయారు చేసినందున త్వరలో కార్యాచరణ చేపట్టడం జరిగితుందని అన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి సందర్శించి ఏమైనా డయోరియా కేసులు నమోదు అయితే డేటాను పరిశీలించి వెంటనే చర్యలను చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డి..యల్.పి.ఓలు చంద్రశేఖర్, రాజావుల్లా, విస్తరణ అధికారి సరళ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అభివృద్ధిని దెబ్బతీసిన కాళేశ్వరం

హైదరాబాద్ జూన్ 22 (సూర్య వాస్తవం) :'కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిని చావు దెబ్బతీసిందని వక్తలు అన్నారు. సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు జుడీషియల్ కమిషన్‌కు ఉన్నాయి. మొత్తం ప్రాజెక్టుపై సమగ్ర న్యాయవిచారణ జరిపించాలి. తప్పుల తడక డిజైన్లకు ఎలా అనుమతిచ్చారు. ఇరిగేషన్ అంటేనే మాఫియాగా మారింది' అని పలువురు వక్తలు ఆరోపించారు. 'జుడీషియల్ కమిషన్‌లను బెదిరించే కేసీఆర్ భూస్వామ్య రాచరిక విధానాలను ఖండించండి, మొత్తం కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపించండి' అంటూ తెలంగాణ జలసాధన సమితి, తెలంగాణ రైతుసంక్షేమ సమితిల ఆధ్వర్యంలో శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ లో రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది.సమితి అధ్యక్షుడు నైనాల గోవర్ధన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏపీ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టుపై ప్రభుత్వం వేసిన జుడీషియల్ కమిషన్ విచారణ ప్రభుత్వం రిఫరెన్స్ చేసిన విషయాల వరకు మాత్రమే పరిమితం అవుతుందని అన్నారు. జుడీషియల్ కమిషన్ అంటే సివిల్ కోర్టుకు ఉన్న అధికారాలు ఉంటాయని అన్నారు. న్యాయనిపుణుల సలహా తీసుకుని ఒక క్రిమినల్ ఫిర్యాదును తయారు చేసి సీఎంకు, డీజీపీకి, ఏసీబీకి పంపిద్దామని అన్నారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోదండరెడ్డి మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో ఎన్డీఏ, టీఆర్ఎ?స, బీఆర్ఎస్ ప్రభుత్వాలు అనేక విషయాల్లో ఎవరినీ సంప్రదించకుండా ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నాయని ఆరోపించారు. సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వేములపల్లి వెంకట్రామయ్య మాట్లాడుతూ ప్రపంచంలో అద్భుతమైన ప్రాజెక్టు అని చెప్పుకుంటున్న కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ అభివృద్ధిని చావు దెబ్బతీసిందని ఆరోపించారు.అసలు ప్రాజెక్టుకు ఎవరు అనుమతి ఇచ్చారు అని నీటిపారుదల విశ్లేషకులు సాంబశివరావు ప్రశ్నించారు. తప్పుల తడక డిజైన్లు, తడక లాంటి నిర్మాణాలు, వర్షం పడితే కొట్టుకు పోతాయని సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి అన్నారు. ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు అన్వేష్‌రెడ్డి, దొంతి నర్సింహారెడ్డి, తెలంగాణ ప్రజా చైతన్య వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కె.వెంకట్‌నారాయణ, బీఎల్ఎఫ్ చైర్మన్ నల్ల సూర్యప్రకాష్, పృథ్వీరాజ్‌యాదవ్ విఠల్, సోగరా బేగం, నరసింహ, సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తొలిసారి ఎన్నికల బరిలో ప్రియాంక



వయినాడ్, సూర్యా వాస్తవం: తొలిసారి ఎన్నికల బరిలో ప్రియాంక కాంగ్రెస్ అగ్రనాయకురాలు ప్రియాంకాగాంధీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. రానున్న లోక్‌సభ ఉప ఎన్నికల్లో ప్రియాంక వయనాడ్ నుంచి రాజకీయ అరంగేట్రం చేయనున్నారని ఇటీవల కాంగ్రెస్ ప్రకటించింది. ఇందులో భాగంగా ప్రియాంకకు మద్దతుగా పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ వయనాడ్‌లో ప్రచారం చేసే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. రాహుల్ గాంధీ అక్కడి నుంచే పోటీ చేసి గెలుపొందారు. అయితే అ స్థానాన్ని వదులుకోవడంతో ప్రియాంక పోటీకి దిగుతున్నారు.

# త్రాగునీటి విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

శ్రీశైలం జూన్ 22 (సూర్య వాస్తవం) : నంద్యాల జిల్లా పాములపాడు గ్రామంలో త్రాగునీటి విషయంలో అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ లింగాల స్వాములు మాదిగ అబ్రహం అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పాములపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఏవో కరుణసాగర్ గారికి వినతిపత్రం ఇస్తూ ఈ సందర్భంగా స్వాములు మాదిగ మాల మహానాడు రాయలసీమ నల్లమల అబ్రహం మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేసి మంచి నీటిని విడుదల చేసే విధంగా అధికారులు చూడాలన్నారు.అదే మాదిరిగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు మలేరియా డెంగ్యూ అతిసారా విష జ్వరాలు రాకుండా గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ ను పిచికారి చేయాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే డాక్టర్ల ద్వారా గ్రామాలలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి ప్రజలను రోగాల బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. వెంటనే అధికారులు పారిశుద్ధంపై ప్రత్యేక దృష్టి పెట్టి గ్రామాలలో చెత్త మురుగునీరు లేకుండా చేయాల్సిన బాధ్యత ఆయా గ్రామపంచాయతీ అధికారులకు గ్రామ సర్పంచులకు ఉందని. సర్పంచులు ఇంతవరకు గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లిన దాఖలాలు లేవని 13 ఫైనాన్స్ 14 ఫైనాన్స్ నిధులు దుర్వినియోగం చేయకుండా పారిశుద్ధ్యం పై దృష్టి పెట్టాలని నిర్లక్ష్యం చేస్తే గ్రామ సర్పంచులపై మరియు పంచాయతీ అధికారులను బాధ్యులను చేసి వారిపై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భీ ఆగస్టు మద్దూరు స్వాములు రాజన్న తదితరులు పాల్గొన్నారు

# 40,336 వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు దస్త్రంపై తొలి సంతకం


మొదటి పేజీ తరువాయి

కార్యాలయాలకు దశలవారీగా సోలార్ విద్యుత్ కనెక్షన్ల మంజూరుకు సంబంధించిన దస్త్రంపై రెండో సంతకం చేశారు.అదే విధంగా ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో ఇంటింటికి మూడు కిలోవాట్ల సోలార్ విద్యుత్ అందించే కార్యక్రమానికి సంబంధించిన దస్త్రంపై మూడో సంతకం చేశారు.అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ తనకు విద్యుత్ శాఖ మంత్రిగా అవకాశం కల్పించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు పేర్కొన్నారు.రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన రీతిలో విద్యుత్ ను అందించేందుకు విద్యుత్ సరఫరా డిమాండులపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని స్పష్టం చేశారు.దేశంలో విద్యుత్ సంస్కరణలకు ఆద్యుడు చంద్రబాబు నాయుడని ఆయన తీసుకు వచ్చినన్ని విద్యుత్ సంస్కరణలు మరెవరూ తీసుకురాలేదని అన్నారు. దేశంలోనే ఉత్తమ విద్యుత్ శాఖగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖను తీర్చిదిద్దేందుకు అన్ని విధాలా ప్రయత్నం చేస్తానని విద్యుత్ శాఖామాత్యులు గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.విద్యుత్ శాఖ అధికారులు,సిబ్బంది సమన్వయంతో పనిచేసి విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు మెరుగైన రీతిలో సేవలు అందించే విధంగా పనిచేయాలని మంత్రి రవికుమార్ ఆకాంక్షించారు.గత ప్రభుత్వం విద్యుత్ శాఖను నిర్వీర్యం చేయడమే గాక 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, ఒంగోల్ ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి,బాపట్ల ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్,బాపట్ల ఎమ్మెల్యే వి.నరేంద్ర వర్మ,పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్,పలువురు ఇతర ప్రజాప్రతినిధులు,ఇంధనశాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణికి అండగా ఉంటా

హైదరాబాద్ జూన్ 22 (సూర్య వాస్తవం) : కేంద్రమంత్రిగా సింగరేణికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని కిషన్‌రెడ్డి తెలిపారు. శనివారం హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. 'సింగరేణి కార్మికులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని అన్నారు.న సింగరేణిని రక్షించాల్సిన బాధ్యత 49 శాతం వాటా ఉన్న కేంద్రంపై కూడా ఉంది. ఆ సంస్థకు లాభం చేకూర్చే పని కేసీఆర్, కేటీఆర్, భారాస ప్రభుత్వం ఏనాడూ చేయలేదన్నారు. ఉద్యోగులకు, కార్మికులకు సొంత ఇంటి పథకం అంటూ మభ్యపెట్టారు. వైద్య సదుపాయం, కాంట్రాక్ట్ కార్మికుల రెగ్యులరైజ్, కోల్ ఇండియా కార్మికుల తరహా జీతాలు వంటి హామీలన్నీ తుంగలో తొక్కారు. తెలంగాణ బిడ్డగా సింగరేణి ప్రయోజనాలే నాకు ముఖ్యం. వేర్వేరు రాష్టాల్లో ఏ ప్రభుత్వం ఉన్నా సరే సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతానని అన్నారు. రానున్న రోజుల్లో మనం కూడా ఆత్మనిర్భర్‌ను స్ఫూర్తిగా తీసుకొని సొంత కాళ్లపై నిలబడాలి. దేశంలో బొగ్గు ఉత్పత్తి మరింత పెరగాల్సి ఉంది. ఆ దిశగా నరేంద్రమోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. అభివృద్ధికి అడ్డుపడొద్దని ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేస్తున్నా. త్వరలోనే సింగరేణికి సంబంధించిన అన్ని అంశాలపై సమీక్ష నిర్వహిస్తా. కోల్ ఇండియా కూడా వేలంలో పాల్గొంటోంది. సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం చట్టం చేశాం. రాష్ట్రంలోని బొగ్గు గనులకు వేలం వేసుకోవాలని కేంద్రం ఎన్నోసార్లు చెప్పినప్పటికీ పట్టించుకోలేదు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా రూ.2వేల కోట్ల ఆదాయం కోల్పోయాం. చట్టంతో మాకేం సంబంధం అని ఇవాళ భారాస నేతలు మాట్లాడుతున్నారు. చట్టం చేసిన సమయంలో వారు సభలోనే ఉన్నారు. దానికి మద్దతు ప్రకటించారు. సింగరేణి విషయంలో ప్రశ్నిస్తున్న నేతలు మైన్స్ వేలంలో ఎందుకు పాల్గొనలేదో సమాధానం చెప్పాలి. ఐరన్ వోర్, సున్నపురాయి గనులకు వేలం వేయకుండా నిర్లక్ష్యం చేశారు. ఓడిపోయామనే బాధలో కేటీఆర్ ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ఆయన వ్యాఖ్యలపై జాలి చూపించాలి' అని కిషన్‌రెడ్డి అన్నారు.

# శ్రీవారి ఆలయంలో వైభవంగా పౌర్ణమి గరుడ సేవ



తిరుమల సూర్య వాస్తవం : తిరుమల శ్రీవారి ఆలయంలో శనివారం రాత్రి 7 గంటలకు గరుడ వాహన సేవ ప్రారంభమైంది. సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించారు.పౌరాణిక నేపథ్యంలో 108 వైష్ణవ దివ్యదేశాలలోనూ గరుడసేవ అత్యంత ప్రాముఖ్యతను సంతరించుకుంది. గరుడవాహనం ద్వారా స్వామివారు దాసానుదాస ప్రపత్తికి తాను దాసుడని తెలియజెబుతారు. అంతేగాక జ్ఞాన వైరాగ్య ప్రాప్తికోరే మానవులు జ్ఞానవైరాగ్య రూపాలైన రెక్కలతో విహరించే గరుడుని దర్శిస్తే సర్వపాపాలు తొలగుతాయని భక్తకోటికి తెలియజెబుతున్నాడు.వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

# చైనాలో భారీగా వరదలు

## వర్షాలతో 47మంది మృత్యువాత

న్యూఢిల్లీ జూన్ 22 (సూర్య వాస్తవం) : చైనాను మరోసారి వరదలు (అఠతినిజీ ఈ్గ÷నీనీటబ) ముంచెత్తాయి. కుండపోత వర్షాల కారణంగా దక్షిణ చైనాలో వరదలు పోటెత్తాయి. భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడుతున్నాయి. పలు చోట్ల భారీగా చెట్లు నేలకూలాయి. ఇళ్లు ధ్వంసమయ్యాయి. ప్రధాన రహదారులు ఎక్కడికక్కడ కొట్టుకుపోయాయి. ఈ వర్షాలకు జనజీవనం అస్తవ్యస్తమైంది. గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ లో కొండచరియలు విరిగిపడిన ఘటనలో 47 మంది ప్రాణాలు కోల్పోయినట్లు చైనా మీడియా వెల్లడించింది. పదుల సంఖ్యలో ప్రజలు గాయపడినట్లు పేర్కొంది. ఈ జల విలయంతో భారీగా పంట నష్టం వాటిల్లింది. చాలా చోట్ల రోడ్లు కొట్టుకుపోయాయి. విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పలుచోట్ల వరద ప్రవాహానికి కార్లు కొట్టుకుపోయాయి. వరదల కారణంగా అప్రమత్తమైన అధికారులు రంగంలోకి దిగారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఈ వరదలకు భారీగా ఆస్తి నష్టం సంభవించినట్లు చైనా మీడియా వెల్లడించింది.

# జోద్‌పూర్ మత ఘర్షణలో ఇద్దరికి గాయాలు

న్యూఢిల్లీ జూన్ 22 (సూర్య వాస్తవం) : రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో మత ఘర్షణలు జరిగాయి. ఇరు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. ఒక షాపు, రెండు కార్లు, పోలీస్ వాహనానికి నిప్పుపెట్టారు. పోలీసులు లాఠీ ఛార్జ్ చేసి ఆందోళనకారులను చెదరగొట్టారు. టియర్ గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. ఈ ఘర్షణలో ఇద్దరు పోలీసులు గాయపడ్డారు. జోధ్‌పూర్ సుర్‌సాగర్ ప్రాంతంలోని రాజారాం సర్కిల్ సమీపంలోని ఈద్గా వద్ద కొత్తగా రెండు గేట్లను ముస్లింలు ఏర్పాటు చేశారు. ఈ విషయంపై గత కొన్ని రోజులుగా వివాదం జరుగుతున్నది. కాగా, శుక్రవారం రాత్రి 10:15 గంటల సమయంలో ఈద్గా గేట్ల ప్రారంభంపై స్థానిక హిందువులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మత ఘర్షణలు జరిగాయి. రెండు వర్గాల వారు రాళ్లు రువ్వుకున్నారు. ఉద్రిక్తతలు పెరుగడంతో ఒక సమూహం స్థానిక దుకాణాన్ని తగులబెట్టింది. పోలీస్ వ్యాన్‌తో సహా రెండు కార్లను ధ్వంసం చేశారు.మరోవైపు ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు లాఠీ ఛార్జ్ చేశారు. అలాగే నాలుగైదు రౌండ్ల టియర్ గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. రాళ్ల దాడిలో ఒక పోలీస్ అధికారి, కానిస్టేబుల్ గాయపడినట్లు పోలీస్ అధికారి తెలిపారు. ఈ ఘర్షణకు సంబంధించి 51 మందిని అరెస్ట్ చేసినట్లు శనివారం వెల్లడించారు.

# తరచూ పేపర్ల లీకేజీతో కేంద్రం దిద్దుబాటు

న్యూఢిల్లీ జూన్ 22 (సూర్య వాస్తవం) :నీట్ యూజీ, యూజీసీ నెట్ పరీక్షల్లో అక్రమాలు, పేపర్ లీకేజీపై పెనుదుమారం కొనసాగుతున్న వేళ కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. పరీక్షల నిర్వహణ పక్రియలో సంస్కరణల కోసం ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది. ఏడుగురు సభ్యులుండే ఈ కమిటీకి ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహించనున్నట్లు తెలిపింది. ఈ కమిటీలో ఎయిమ్స్ దిల్లీ మాజీ డైరెక్టర్ డా.రణ్‌దీప్ గులేరియా, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ బి.జె.రావు, ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్ కె.రామమూర్తి, కర్మయోగి భారత్ సహ వ్యవస్థాపకుడు పంకజ్ బన్సల్, ఐఐటీ దిల్లీ డీన్ (విద్యార్థి వ్యవహారాలు) ప్రొఫెసర్ ఆదిత్య మిత్తల్, కేంద్ర విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైశ్వాల్ సభ్యులుగా ఉన్నారు. ప్రవేశపరీక్షల నిర్వహణ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండటం కోసం ఈ కమిటీని ఏర్పాటుచేసినట్లు కేంద్ర విద్యాశాఖ వెల్లడించింది. పరీక్షల నిర్వహణ విధానంలో సంస్కరణలు, డేటా సెక్యూరిటీ ప్రొటోకాల్స్‌లో పురోగతి, జాతీయ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరుపై ఈ కమిటీ తగిన సిఫార్సులు చేయనుంది. రెండు నెలల్లోగా తన నివేదికను సమర్పిస్తుందని కేంద్రం తెలిపింది. ఇటీవల నీట్, నెట్ ప్రవేశపరీక్షల ప్రశ్నపత్రాలు లీక్ అవడం తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్రం తాజాగా ది పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ అన్‌ఫెయిర్ మీన్స్) యాక్ట్ 2024ను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం ఎవరైనా చట్టవిరుద్ధంగా పరీక్ష పేపర్లను అందుకున్నా, ప్రశ్నలు, జవాబులను లీక్ చేసినా నేరంగా పరిగణిస్తారు. బాధ్యులకు 5 నుంచి 10 ఏళ్ల వరకు జైలుశిక్ష, రూ.కోటి వరకు జరిమానా విధించే వీలుంది.

# మాదాపూర్‌లో భారీగా డ్రగ్స్ పట్టివేత

హైదరాబాద్ జూన్ 22 (సూర్య వాస్తవం) : మాదాపూర్‌లో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడింది. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కి డ్రగ్స్ తీసుకొస్తున్న సాయిచరణ్‌ని టీజీ న్యాబ్, మాదాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్‌ని చిన్న చిన్న ప్యాకెట్లలో పెట్టి.. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కి వచ్చే ట్రావెల్స్ డ్రైవర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్టు గుర్తించారు. డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న వ్యాపారవేత్తలు మాలిక్ లోకేశ్, సందీప్‌రెడ్డి, రాహుల్, సుబ్రహ్మణ్యంలతో పాటు సాయిచరణ్‌ను నార్కోటిక్ బ్యూరో అధికారులు అరెస్టు చేశారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com
అమరావతి
గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# జగన్ ఇంటి వద్ద తీవ్ర ఉద్రిక్తత.....

- జగన్‌కు కార్యకర్తలు ఊహించని షాక్ - జగన్ ను కలిసేందుకు కార్యకర్తలను అనుమతించని సెక్యూరిటీ సిబ్బంది...
- కోపంతో రగిలిపోయిన కార్యకర్తలు - సహనం కోల్పోయి ఇంటి అద్దాలు ధ్వంసం చేసిన వైనం

అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం): పులివెందుల పర్యటన నిమిత్తం సొంత నియోజకవర్గానికి వెల్లిన వైఎస్ జగన్‌కు కార్యకర్తలు ఊహించని షాక్ ఇచ్చారు. ఎన్నికల ఫలితాల తర్వాత తొలిసారి ఆయన పులివెందులకు వెళ్లారు. అయితే.. వైఎస్ జగన్ నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. మాజీ సీఎంను చూసేందుకు పెద్ద ఎత్తున నియోజకవర్గ కార్యకర్తలు, నేతలు విచ్చేశారు. అయితే.. జగన్‌ను కలవడానికి చాలా మంది కార్యకర్తలు ప్రయత్నించగా వ్యక్తిగత సిబ్బంది, సెక్యూరిటీ అడ్డుకుంది. దీంతో ఓటేసి గెలిపించిన మమ్మల్నే జగన్ కలవకపోవడం ఏంటి..? సెక్యూరిటీ ఎందుకిలా తోసేస్తోంది..? అంటూ ఆగ్రహంతో కార్యకర్తలు రగిలిపోయారు. ఇంకొందరు కార్యకర్తలు





అయితే సహనం కోల్పోయి మాజీ సీఎం ఇంటి అద్దాలు పగులకొట్టారు. వైఎస్ జగన్ డౌన్.. డౌన్ అంటూ కొందరు కార్యకర్తలు నినాదాలు సైతం చేయడం గమనార్హం. ఎక్కడ్నుంచో వచ్చిన తమను జగన్‌ను చూడటానికి, కనీసం ఇంట్లోకి పంపకుండా సిబ్బంది అడ్డుకున్నట్లు కార్యకర్తలు చెబుతున్నారు. ఈ ఘటనతో జగన్ నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణమే నెలకొంది. రంగంలోకి దిగిన పోలీసులు, జగన్ సిబ్బంది కార్యకర్తలకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఊహించని పరిణామంతో వైఎస్ జగన్ సైతం షాకయ్యారట. సొంత నియోజకవర్గంలోనే ఇలా జరగడంతో వైసీపీ పెద్దలు కంగుతిన్నారు.

## అయ్యన్న ఎంపికతో సభకు హుందాతనం

మొదటి పేజీ తరువాయి

పోస్టులు పెట్టారు. ప్రజలు అంతా గమనించి నన్ను గౌరవసభకు పంపారు. భవిష్యత్తులో ఏ ఆడబిడ్డకు అవమానం జరగకుండా చూడాలి. నా గౌరవాన్ని కాపాడిన ప్రజానీకానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు. మరో జన్మ ఉంటే తెలుగువాడిగానే పుట్టాలి. తెలుగు గడ్డ రుణం తీర్చుకోవాలనేదే నా కోరికని అన్నారు. ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో సీఎం హోదాలో చంద్రబాబు తొలిసారి శనివారం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ఎక్కడ తగ్గాలో.. ఎక్కడ నెగ్గాలో తెలిసిన వ్యక్తి పవన్ అని ప్రశంసల జల్లు కురిపించారు. పవన్‌ను అసెంబ్లీ గేటు తాకనీయబోమన్నారని, కానీ పవన్ పోటీ చేసిన 21 చోట్ల గెలిచారని చంద్రబాబు అన్నారు. ఆనాడు 23 సీట్లు వస్తే దేవుడు రాసిన స్క్రిప్ట్ అని హేళన చేశారు. నేడు కూటమికి 164 సీట్లు వచ్చాయి.. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్. పవన్‌ను అసెంబ్లీ గేటు కూడా తాకనీయమని విమర్శించారు. పోటీ చేసిన 21 స్థానాల్లో పార్టీని గెలిపించిన వ్యక్తి పవన్. ఎక్కడ తగ్గాలో .. ఎక్కడ గెలవాలో తెలిసిన వ్యక్తి పవన్. వైకాపా వైనాట్ 175 అని చెప్పి 11 సీట్లు తెచ్చుకున్న పరిస్థితిని చూశాం. గత ఐదేళ్లు తాను ఎంతో బాధపడ్డానని అన్నారు. గత ఐదేళ్లుగా శాసనసభలో జరిగిన సంఘటనలు చూసి బాధపడ్డానని అన్నారు.గత సభలో అసెంబ్లీని వాకౌట్ చేసేటప్పుడు చేసిన ప్రకటనను ఈ సందర్భంగా చంద్రబాబు గుర్తు చేశారు. కౌరవ సభలో తాను ఉండబోనని, సీఎంగానే సభలో అడుగుపెడతానని చెప్పానని గుర్తుచేశారు. తన కుటుంబ సభ్యులపై వైసీపీ సభ్యులు అమర్యాదగా మాట్లాడారని చంద్రబాబు గుర్తుచేశారు. వైసీపీ పాలనలో ఎంతోమంది మహిళలు బాధపడ్డారని, గౌరవసభగా శాసనసభను నడిపిస్తానని ప్రజలకు మాట ఇచ్చానని, రాష్ట్రంలో ఆడబిడ్డలకు వైసీపీ పాలనలో జరిగిన అవమానం ఇంకెప్పుడూ ఈ సభలో జరగకూడదని చంద్రబాబు అన్నారు. అవతలి పార్టీ సభ్యులను ఎగతాళి చేయాల్సిన అవసరం లేదని చంద్రబాబు అన్నారు. వైసీపీ సభ్యులను సభలో గౌరవించాలని అన్నారు. ఈ సభలో హుందాతనంతో ముందుకు వెళ్లాలని, వెకిలితనం, వెకిలి మాటలకు ఇక స్వస్తి అని చంద్రబాబు స్పష్టం చేశారు. చట్ట సభలు విలువ తెలిసిన వ్యక్తి అయ్యన్న పాత్రుడని, ఆయన నాయకత్వంలో సభ హుందాతనం పెరుగుతుందని ఆశిస్తున్నట్టు చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రం అభివృద్ధి విషయానికి వస్తే రాజధాని కట్టాలని, అలాగే పోలవరం నిర్మాణంతో పాటు నదుల అనుసంధానం, పేదల అభివృద్ధి వంటి కార్యక్రమాలు ఈ సభలోనే చేపట్టాలని చంద్రబాబు ఆకాంక్షించారు. 'నేను శాసనసభలో సీనియర్ సభ్యుడిని. మొత్తం 16 సభలు జరగ్గా 9 సభల్లో ఉన్నాను. 9 సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాను. నా జీవితంలో 15వ శాసనసభలో జరిగినట్లు ఎప్పుడూ జరగలేదు. సభ గౌరవాన్ని పెంచేలా సభ్యులు వ్యవహరించాలి. అయ్యన్నపాత్రుడు నేతృత్వంలో సభ హుందాగా నడుస్తుందనే నమ్మకం ఉంది. రాజ్యాంగ స్ఫూర్తిని అయ్యన్న కాపాడతారు' అని చంద్రబాబు అన్నారు.

## దేశవిదేశాలలో లేపాక్షి షోరూంలు ఏర్పాటు

తీసుకురావడంతో పాటు కళాకారులకు జీవనోపాధి కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం హస్తకళలకు మార్కెట్ సౌకర్యం కళాకారులకు జీవనోపాధి కల్పించడంలో చూపిన నిర్లక్ష్యం కారణంగా లేపాక్షి షోరూంలో కొంతమేర విక్రయాలు మందగించడం తమ దృష్టికి వచ్చిందన్నారు. సామాన్యుల నుండి అగ్ర స్థాయి వినియోగదారులకు లేపాక్షి ఎంపోరియంలో అవసరమైన కళాకృతులు అందుబాటులో ఉంటాయన్నారు. లేపాక్షి షోరూంలకు పూర్వ వైభవాన్ని తీసుకువచ్చేందుకు తమ ప్రభుత్వం ఆలోచన చేస్తుందన్నారు. ప్రస్తుతమున్న లేపాక్షి షోరూంలను ఆధునీకరిచడంతో పాటు విదేశాలలో తెలుగువారు అత్యధికంగా నివాసముండే ప్రాంతాలలో లేపాక్షి షోరూంలను ఏర్పాటు చేసి కళాకారులను అందుబాటులోకి తీసుకువచ్చి మార్కెట్ సౌకర్యం కల్పించడం ద్వారా వంద కోట్ల రూపాయల టర్నోవర్ లక్ష్యంగా ప్రణాళికను రూపొందించి అమలు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా హస్తకాళాకృతులను రూపొందించేలా హస్తకళాకారులకు నైపుణ్య శిక్షణ అందించే దిశలో అడుగులు ముందుకు వేయబోతున్నామన్నారు. రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో హస్తకళాకారులు ఇప్పటికి హస్తకళలపైఉన్న మక్కువతో ఆర్థిక ఇబ్బందులను తట్టుకునే సైతం కళాకృతులను రూపొందించి మన సంస్కృతి సాంప్రదాయాలకు జీవంపోస్తున్నారన్నారు. అటువంటి వారికి ఉపాధి కల్పించి ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంతో పాటు జీవనప్రమాణాలను మెరుగుపరచేందుకు కృషి చేస్తుందని మంత్రి తెలిపారు.

# రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పార్లమెంటు సభ్యులందరూ పని చేయాలి

అమరావతి జూన్ 22 (సూర్య వాస్తవం) : రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా పార్లమెంటు సభ్యులందరూ పని చేయాలని, స్ఫూర్తిదాయకంగా నిలవాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. రాష్ట్ర ప్రయోజనాలే ఎంపీల ప్రథమ కర్తవ్యం కావాలని దిశానిర్దేశం చేశారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాయలంలో టీడీపీ అధినేత శ్రీ నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన పార్లమెంటరీ పార్టీ భేటీ జరిగింది. ఈ సమావేశంలో పార్లమెంటులో లేవనెత్తవలసిన అంశాలు, అనుసరించాల్సిన విధివిధానాలుపై చర్చించారు. రాష్ట్రాభివృద్ధికి అవసరమైన నిధులు, ప్రాజెక్టులు, పథకాలు తీసుకువచ్చేలా కృషి చేయాలని సూచించారు. రాష్ట్రాభివృద్ధే లక్ష్యంగా పెట్టుకొని సభ్యులందరూ వ్యవహరించాలని చంద్రబాబు సూచించారు. ఈసారి లోక్ సభలో తెలుగుదేశంకి 16 ఎంపీల బలం ఉన్నందున రాష్ట్రానికి ఎక్కువ నిధులు, మరిన్ని అభివృద్ధి ప్రాజెక్టులు వచ్చేలా చూడాలన్నారు. దేశంలోనే టాప్ 10 విశ్వవిద్యాలయాలు, ఆసుపత్రులు, పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చేలా కృషి చేయాలని అన్నారు. ప్రతీ ఎంపీ కేంద్రలో ఒక శాఖతో, అదే శాఖతో రాష్ట్రంలో కూడా సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. కేంద్ర పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకునేలా ఎంపీలు పని చేయాలని అన్నారు. ప్రజా రాజధాని అమరావతి, ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టుల పూర్తికి సహకరించాలన్నారు. వీటితో పాటుగా విభజన చట్టంలోని హామీల అమలుకు కృషి చేయాలని సూచించారు. సేంద్రీయ వ్యవసాయంలో దేశానికి ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలవాలన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వంలో కూడా ఆంధ్రప్రదేశ్‌లో పెద్దఎత్తున సేంద్రీయ వ్యవసాయం నిర్వహించి ప్రోత్సహించామన్నారు. ఉపాధి హామీ కింద గతంలో రికార్డు స్థాయిలో రాష్ట్రంలో



రహదారులు నిర్మించామని, కేంద్ర పథకాలతో ఇళ్లు నిర్మాణం చేపట్టామని గుర్తు చేశారు. ఇప్పుడు కూడా రహదారలు, ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి మరింత లబ్ధీ చేకూర్చేలా కృషి చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న జాతీయ రహదారులు, పొరుగు రాష్ట్రాలతో అనుసందానమై ఉన్న రహదారులు అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అమరావతి-అనంతపురం ఎక్స్ ప్రెస్ హైవే ప్రాజెక్టును వీలైనంత త్వరగా పూర్తి చేసేలా కృషి చేయాలని చంద్రబాబు సూచించారు.. ఈ భేటీలో టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లగా చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావు, నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, కోశాధికారిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని, పార్లమెంటరీ పార్టీ విప్‌గా గంటి హరీష్ నియమించారు. ఈ భేటీలో కేంద్రమంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్, మరియు ఇతర పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రివర్యుల దృష్టికి అసెంబ్లీ హౌస్ కీపింగ్ సిబ్బంది సమస్యలు

అమరావతి జూన్ 22 (సూర్య వాస్తవం) :రాష్ట్ర శాసన సభలో పని చేసే హౌస్ కీపింగ్ సిబ్బందిగా ఉన్న 154 మంది మహిళలు తమ సమస్యలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకు వెళ్లారు. గత ఎనిమిదేళ్లుగా ఇక్కడే పని చేస్తున్నామని, తాము అమరావతి ప్రాంత రైతు కూలీలమని తెలిపారు. శాసనసభ రెండో రోజు స్పీకర్ ఎన్నిక సందర్భంగా సభకు ఉదయమే విచ్చేసిన పవన్ కళ్యాణ్ అసెంబ్లీ ప్రాంగణమంతా కలియ తిరిగి పరిశీలించారు. అక్కడున్న సిబ్బందితో, సెక్యూరిటీతో సరదాగా మాట్లాడుతూ వారితో మమేకమయ్యారు. సిబ్బందికి ఫొటోలు ఇచ్చి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ శాసనసభను పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ హౌస్ కీపింగ్ సిబ్బంది పవన్ కళ్యాణ్‌కి తమ సమస్యలను చెప్పుకొన్నారు. ఈ సందర్భంగా హౌస్ కీపింగ్ సిబ్బంది మొత్తం అన్ని విభాగాల్లో కలిపి 154 మంది వరకు శాసనసభలో పనిచేస్తున్నామని, రాజధాని ప్రాంత రైతు కూలీలమని ఇక్కడ పనిచేస్తున్నారని చెప్పారు. 8 సంవత్సరాల కిందట రూ.6 వేలకు ఉద్యోగంలో చేరామని ఇప్పుడు రూ.10 వేలు ఇస్తున్నారన్నారు. అవుట్ సోర్సింగ్ ఏజెన్సీ పరిధిలో ఉన్నామని తెలిపారు. అమరావతి రైతు కూలీలుగా ఉన్నందున నెలకు రూ.2500 భత్యం వచ్చేదని.. తరవాతి రోజుల్లో కీపింగ్ ఉద్యోగం ఉందని చెప్పి ఆ భత్యం నిలిపివేశారన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగ భద్రతను కల్పిస్తూ.. పురపాలక ఉద్యోగులుగా గుర్తించాలని వేడుకున్నారు. హౌస్ కీపింగ్



ఉద్యోగుల సమస్యను ఆసాంతం విన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందించారు. ముఖ్యమంత్రి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి, తగు విధంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను అడ్డుకోవడంలో అత్యుత్తమ పనితీరు కనబరచడం

అమరావతి సూర్య వాస్తవం : జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్‌సీపీసీఆర్), నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ)ల సంయుక్త కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలుచేయడంతో పాటు బాలల హక్కుల పరిరక్షణలో ప్రత్యేక దృష్టిపెట్టిన ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావుకు జాతీయస్థాయి గుర్తింపు లభించింది. ఈ మేరకు తాజాగా కలెక్టర్ డిల్లీరావుకు కమిషన్ నుంచి సమాచారం అందింది. దీంతో 30న తేదీన న్యూఢిల్లీలోని




రాజ్‌పథ్ ఏరియా, మౌలానా ఆజాద్ రోడ్డులో గల విజ్ఞాన్ భవన్ నందు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ప్రశంసాపత్రం, అవార్డును అందుకోనున్నారు. లైంగిక వేధింపులపై అవగాహన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాలు అరికడుతూ బాలల హక్కుల పరిరక్షణలో వినూత్న కార్యక్రమాలు అమలుచేయడం, జిల్లాలో ప్రతి నెలా క్రమంతప్పకుండా నోడల్ అధికారి జిల్లా కలెక్టర్ జాయింట్ యాక్షన్ ప్లాన్ పటిష్ట అమలుకు సమీక్షలు నిర్వహించడం, పోలీస్, మహిళా శిశు సంక్షేమం, చైల్డ్ లైన్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ తదితరాల ఉమ్మడి కృషితో మాదక ద్రవ్యాలవినియోగంతో ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన, చైతన్య కార్యక్రమాలను నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ డిల్లీరావు ప్రత్యేకంగా దృష్టిసారించారు. మాదకద్రవ్యాల వినియోగంతో ఎదురయ్యే సమస్యలపై ప్రత్యేకంగా లఘు చిత్రాలను రూపొందించడం, వీధి నాటికలు, ర్యాలీలు, వైద్య శిబిరాలతో పాటు విస్తృత స్థాయిలో గోడ పత్రికలు, కరపత్రికలను రూపొందించి పాఠశాలలు, కళాశాలలతో పాటు సమాజంలోని వివిధ వర్గాలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయదారులపై ఉక్కుపాదం మోపి పూర్తిస్థాయిలో అరికట్టేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టడం జరిగింది. మాదకద్రవ్యాల వినియోగం పరంగా గుర్తించిన హై రిస్క్ ప్రాంతాలపై డేగ కన్ను పెట్టి, మాదకద్రవ్యాలకు అలవాటుపడిన వారిని డీ అడిక్షన్ కేంద్రానికి పంపి కౌన్సెలింగ్ నిర్వహించడంతోపాటు మాదకద్రవ్యాల అలవాటును విడనాడేలా చేయడంలో జిల్లా సఫలీకృతం కావడంతో ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది.

# ప్రైవేట్ స్కూల్స్ లో జర్నలిస్టు పిల్లలకు 100% ఫీజు రాయితీ కల్పించండి

## -మంత్రి కొల్లు రవీంద్రని కోరిన మచిలీపట్నం మీడియా మిత్రులు

అమరావతి సూర్య వాస్తవం :2024-25 విద్యా సంవత్సరం ప్రారంభమైన దృష్ట్యా ప్రైవేట్ స్కూల్స్ లో జర్నలిస్ట్ పిల్లలకు 100% ఫీజు రాయితీ కల్పించాలని మచిలీపట్నం మీడియా మిత్రులు ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు బుధవారం రాష్ట్ర గనులు మరియు భూగర్భవనరులు, అబ్కారీ శాఖ మంత్రి కొల్లు రవీంద్రకు వినతిపత్రం అందజేశారు. స్థానిక, అతిథి గృహంలో మంత్రి రవీంద్రని మచిలీపట్నంలోని ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులు కలిశారు. 2014-19 సంవత్సర కాలంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 100% ఫీజు రాయితీ



కల్పిస్తూ ప్రతి సంవత్సరం సర్క్యులర్ విడుదల చేశారన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం 100% ఫీజు రాయితీని పూర్తిగా నిలిపివేయడం వల్ల ఫీజులు చెల్లించే విషయంలో జర్నలిస్టులు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో గతంలో అమలు చేసిన 100% ఫీజు రాయితీ ఉత్తర్వులను తిరిగి పునరుద్దరించాలని జర్నలిస్టులు మంత్రి కొల్లు రవీంద్రని కోరారు. దీనిపై స్పందించిన రవీంద్ర జిల్లా విద్యాశాఖాధికారిణి తాహేరా సుల్తానాను పిలిచి 100% ఫీజు రాయితీకి గల అవకాశాలను పరిశీలించి ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కొల్లు రవీంద్రకు జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏసీబీ అధికారులను చూసి పరుగెత్తిన ఎస్సై




కరీంనగర్ జూన్ 22 (సూర్య వాస్తవం) : కరీంనగర్ జిల్లాలోని రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధలో ఇసుక ట్రాక్టర్ల రవాణా విషయంలో చోటు చేసుకున్న లావాదేవీల్లో అక్కడి ఎస్ఐకి రూ. 25 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది. అయితే డబ్బులు ఇవ్వడంలో జాప్యం జరిగింది. దీంతో తరుచూ వేధిస్తున్న సదరు ఎస్ఐపై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలోనే మధ్యవర్తి ద్వారా ఈ డబ్బులు ఇచ్చేందుకు నిర్ణయం జరగగా, డబ్బులు తీసుకుంటున్న క్రమంలో ఎస్ఐని రెడ్ హ్యాండెడ్గా పట్టివ్వాలని అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో ప్రాంతంలో బాధితులు, ఏసీబీ అధికారులు స్టేషన్‌కు చేరుకున్నారు. అయితే ఎస్ఐని పోలీస్ స్టేషన్కు పిలిపించగా, ఆయన స్టేషన్‌కు చేరుకున్న తరువాత ఏసీబీ అధికారులను గమనించిన ఎస్ఐ వెంటనే వెనక్కి తిరిగి పరుగులు తీశాడు. దీంతో అతన్ని పట్టుకోలేకపోయిన ఏసీబీ అధికారులు మధ్యవర్తిని అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న ఎస్ఐ ఆచూకి కోసం ఏసీబీ అధికారులు గాలింపు చేపట్టారు. కాగా, ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న ఏసీబీ అధికారులు దర్యాప్తు చేపట్టారు.

## పౌష్టిగా ఆహారం అందించడంలో అధికారులు విఫలం




కౌతాళం జూన్ 22 (సూర్య వాస్తవం) : కౌతాళంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు పౌష్టిక ఆహారం అందించడంలో అధికారులు విఫలమయ్యారని విద్యార్థులు వాపోయారు. సరైన భోజనం లేక ఉడకని గుడ్లు భోజనంలో పురుగులు సరైన ఆహారం అందించడంలో అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు విద్యార్థులు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్నం తింటున్న భోజనంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు అన్నారు. అలాగే ఆహారంతో పాటు వారం రోజుల నుండి త్రాగునీరు లేక మధ్యాహ్న భోజన సమయంలో బయట నుంచి తెచ్చుకుని తాగుతున్నామని విద్యార్థులు వాపోయారు. ఉపాధ్యాయులకు చెప్పిన సమస్య తీరండం లేదని అన్నారు. కనీసం మీరు అందించడంలో కూడా అధికారులు విఫలమయ్యారని తల్లిదండ్రులు వాపోయారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో సరైన సదుపాయాలు లేక ఇబ్బందులకు గురవుతున్నామని విద్యార్థులు తెలిపారు.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పందులు కూడా వీర విహారం చేస్తున్నాయని వారన్నారు. దీనిపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించే విధంగా చూడాలని కోరుచున్నారు.

## ఆటో కార్మికులకు ఆటో స్టాండ్ కల్పించాలి

కౌతాళం జూన్ 22 (సూర్య వాస్తవం) : మండలం పరిధిలో ఉరుకుంద దేవస్థానము నందు ఆటో యూనియన్ సమావేశం వీరారెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పి ఈరన్న, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య సంయుక్తంగా మాట్లాడుతూ ఆటో కార్మికులు అప్పులు చేసి ఆటోలు తెచ్చుకొని వాళ్ల కుటుంబం జీవనం గడుపుకోవాలని, ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా ,దేవస్థానం కు వచ్చే భక్తులకు సహకరించి ఆటోలు నడుపుకోవాలని సూచించడం అయినది. ఈ మధ్యకాలంలో ఆటో కార్మికులపై ఆర్టీవో ఇబ్బందులు, పోలీసులు ఇబ్బందులు అధికమైనాయి . చలాన్ల రూపంలో ఫైన్లు వేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారు అని అన్నారు. ఆటో కార్మికులకు ఉరుకుంద దేవస్థానం నందు ఆటో స్టాండ్ ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని దేవస్థానం ఈవో వెంకటేశ్వర్లు కు ఒక మెమరాండం ఇవ్వడం అయినది. ఈ కార్యక్రమంలో సురేంద్ర, వీరారెడ్డి, నర్సింలు, బీరప్ప ,ఈ రప్ప ఉరుకుంద ,కామవరం, ఎరిగేరి, చిరుతపల్లి కు చెందిన ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవచ్చు : సర్పంచ్

కౌతాళం జూన్ 22 (సూర్య వాస్తవం) : గ్రామ పంచాయతీకి ప్రతిఫలం ఇచ్చు బండిమెట్ట, కమేళ, దినసరి మార్కెట్ అను వాటికి తేదీ: 26/06/2024 (బుదవారం ) ఆదోని డి ఎల్ పి ఓ నూర్జహాన్ అధికారి మరియు .సర్పంచ్ పాల్ దినకర్ ఆధ్వర్యంలో మరియు పంచాయతీ ఈ ఓ పి ఆర్ డి జానర్ధన్ మరియు పంచాయతీ కార్యదర్శి శివప్ప వారి సమక్షమున బహిరంగ వేలం పాట వేయడం జరుగుతుంది. కావున ఆసక్తి గలవారు బుదవారం రోజున గ్రామ పంచాయతీ కార్యాలయం నందు నగదు డిపాజిట్ చేసి పాల్గొనవలసిందిగా సర్పంచ్ కోరడమైనది.

## ప్రతి ఫిర్యాదు పట్ల స్పందిస్తాం

జగిత్యాల జూన్ 22 (సూర్య వాస్తవం) : జిల్లా పరిధిలోని ప్రజలకు పోలీసులు నిరంతరం అందుబాటులో ఉంటూ చట్ట పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ప్రజల భద్రత ప్రధాన లక్ష్యం అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు.. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని సామ్యాసుడిని దృష్టిలో పెట్టికుని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ వుంటుందని, శాంతి భద్రతల విషయం లోను కఠినంగా ఉంటామని, ఎవరైన శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, కఠిన చర్యలు తప్పవని విద్వేషాలను రెచ్చ గొట్టేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. మహిళలు రక్షణ కోసం పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ముఖ్యంగా పోకరిలా ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు షీ టీమ్ పనిచేస్తుందన్నారు.. మహిళల రక్షణకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని, షీ టీం ఫోన్ నెంబర్( 8712670783) తెలిసేలా ఏర్పాటు చేశాం అని, ఆకతాయిలా వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు విద్యార్థినిలు నిర్భయంగా ముందుకు రావాలని సూచించారు.

# రాగల నాలుగు రోజుల పాటు తెలంగాణలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు

హైదరాబాద్ జూన్ 22 (సూర్య వాస్తవం) : తెలంగాణలో రాగల నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. శనివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, భూపాలపల్లి, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.ఉరుములు, మెరుపులు, గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, హైదరాబాద్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదిలా ఉండగా. గత 24గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా కరీంనగర్ జిల్లా రామడుగులో 13 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైంది. అలాగే, ములుగు జిల్లా ఏటూరునాగారంలో 12 సెంటీమీటర్లకుపైగా వర్షం కురిసింది.

## అయోధ్యలో బాలరాముడికి ప్రాణ ప్రతిష్ట చేసిన ప్రధాన పూజారి మృతి



వారణాసి జూన్ 22 (సూర్య వాస్తవం) : అయోధ్య రామాలయంలో బాలరాముడికి ప్రాణ ప్రతిష్ట చేసిన ప్రధాన పూజారి ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ ఇవాళ తుదిశ్వాస విడిచారు. ఆయన వయసు 86 ఏళ్లు. గత కొన్ని రోజులుగా ఆయన ఆరోగ్యంగా సరిగా లేదని కుటుంబసభ్యులు వెల్లడించారు. వారణాసిలోని గాంగా నది తీరంలో ఉన్న మణికర్ణిక ఘాట్‌లో ఆయన మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ ఏడాది జనవరి 22వ తేదీన అయోధ్యలో రామ్‌లల్లాను ప్రతిష్టించిన విషయం తెలిసిందే. ఆ రోజున నిర్వహించిన పూజలకు ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ నాయకత్వం వహించారు.వారణాసిలో ఉన్న పండితుల్లో లక్ష్మీకాంత్ దీక్షిత్‌ను అగ్రగణ్యులుగా భావిస్తారు. వీరి స్వస్థలం మహారాష్ట్రలోని సోలాపూర్ జిల్లా. కానీ వారి కుటుంబసభ్యులు ఎన్నో తరాలుగా వారణాసిలోనే నివసిస్తున్నారు. ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ మృతి పట్ల యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. తన ఎక్స్ పోస్టులో ఆయన సంతాపం వ్యక్తం చేశారు. ఆచార్య లక్ష్మీకాంత్ దీక్షిత్ కాశీకి చెందిన గొప్ప పండితుడు అని, శ్రీరామ జన్మభూమి ప్రాణ ప్రతిష్టలో ఆయన పాల్గొన్నారని, ఆయన మనల్ని వదిలివెళ్లడం.. ఆధ్యాత్మిక, సాహితీ ప్రపంచానికి తీరని లోటు అవుతుందని సీఎం యోగి పేర్కొన్నారు.సంస్కృత భాషకు, భారతీయ సంస్కృతికి ఆయన చేసిన సేవల్ని ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని సీఎం యోగి తన ఎక్స్ పోస్టులో వెల్లడించారు. రాముడి పాదాల వద్ద ఆయనకు చోటు ఇవ్వాలని ఆ దేవున్ని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఆయన భక్తులకు, ఫాలోవర్లకు శక్తిని ఇవ్వాలన్ని సీఎం వేడుకున్నారు.

## విద్యా వ్యవస్థను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం..

సిద్దిపేట జూన్ 22 (సూర్య వాస్తవం) : సిద్దిపేట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు రెడ్డి యాదగిరి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో పాఠశాలలు ప్రారంభమై పది రోజులు గడుస్తున్నా విద్యార్థులకు కనీసం పాఠ్య పుస్తకాలు, స్కూల్ డ్రెస్సులు కూడా అందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలస్యం చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము. రాష్ట్రంలో నూతన మద్యాన్ని ఆహ్వానిస్తూ మద్యానికి మంత్రి నియమించినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి విద్యను అందించడానికి విద్యామంత్రి దొరకట్లేదా. విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేయడం మంచి పద్ధతి కాదని తెలియజేశారు, వెంటనే రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలకు సకాలంలో పాఠ్య పుస్తకాలను, విద్యార్థులకు డ్రెస్లను అందించాలని జిల్లా విద్యార్థి విభాగం పక్షాన తెలియజేస్తున్నామ. గత పది సంవత్సరాలుగా గురుకుల పాఠశాలను ప్రారంభించి మంచి విద్యను అందిస్తూ విద్యను గొప్పగా తీర్చిదిద్దిన ఘనత గౌరవ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ గారిది, అది జీర్ణించుకోలేని రేవంత్ ప్రభుత్వం గురుకుల వ్యవస్థ పైన కనీసం అవగాహన లేకుండా హాస్యాస్పద వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని, గుంపు మేస్త్రికి విద్య పైన కనీస అవగాహన పెంచుకోవాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే బాలికలకు మోటార్ వాహనాలను అందిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఏమైంది అని గుర్తు చేశారు, రాష్ట్రంలో ఉన్న కళాశాలలకు వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ని విడుదల చేయాలని బి ఆర్ఎస్ విద్యార్థి విభాగ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త పయ్యావుల శ్యామ్. పట్టణాధ్యక్షుడు మహిపాల్ గౌడ్. వివిధ మండలాల అధ్యక్షులు గుజ్జ రాజు,గోవిందారం రవి,బండి శ్రీకాంత్, పెర్క మధు, భాను చందర్, ఇరుగంటి రమేష్, అప్పాల శేఖర్, రాగారం గ్రాము, శ్రవణ్ గౌడ్,వ్యాటు ప్రశాంత్,నరేష్ యాదవ్, మెరుగు మాధవ్,రాజశేఖర్ రెడ్డి, మైలారం వంశీ, పోతుల నరేష్, బాలకృష్ణ. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట మున్సిపాలిటీలో భారీ అవినీతి

సిద్దిపేట జూన్ 22 (సూర్య వాస్తవం) : భూకబ్జాలకు. అవినీతికి చిరునామాగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు నిలుస్తున్నారని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ సిద్ధిపేట పట్టణంలోని అన్నీ వార్డుల్లో నిరుపేదలకు డబుల్ ఇల్లు కేటాయిస్తే కౌన్సిలర్లు డబ్బులకు అమ్ముకున్నారని ఆరోపించారు. పైగా దొంగే దొంగ అన్నట్లుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని అన్నారు. అవినీతి చేసిన మీరే మా పార్టీ కౌన్సిలర్లు అవినీతి చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. సూర్యుడి మీద ఉమ్మేస్తే మీమీదే పడుతుందని అది కూడా తెలియదా అని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు 20 ఏళ్ల నుండి మున్సిపల్ ను దోచుక తిన్నారని అన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పి లక్షల్లో దొబ్బితిన్న రాజనర్సుపై తిన్న డబ్బులను కక్కిస్తామని అన్నారు. అభివృద్ధి పేరిట బిఆర్ఎస్ నాయకులు కౌన్సిలర్లు చైర్మన్ మంజుల రాజనర్సు భారి అవినీతికి పాల్పడ్డారని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రాజనర్సు పై ఈడి సిబిడికి ఫిర్యాదు చేస్తామని అన్నారు. రాజనర్సు ఎంతమంది బినామీ పేర్ల పైన చేసినా కూడా అవన్నీ బయటపెడతామని అన్నారు. బిఆర్ఎస్ లో జరుగుతున్న అవినీతి భరించలేక కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారని అన్నారు. వీరే కాక ఇంకా చాలామంది కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని వారందరితో కలిసి త్వరలోనే అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో కొందరు చిల్లర గాళ్లు తయారయ్యారని వాళ్లు కూడా కాంగ్రెస్ పార్టీపై తమ కౌన్సిలర్ల పై స్థాయి దిగజారి మాట్లాడటం సిగ్గచేటని అన్నారు. మరోసారి మాకు కౌన్సిలర్ జోలికి వస్తే మర్యాదగా ఉండదని అన్నారు. మా కౌన్సిలర్ల పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే మీ బండారాలు బయటపెడతామని మాట్లాడేది ముందు నోరు అదుపులో పెట్టుకొని జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదరీ మధు. సిద్దిపేట పట్టణ యువజన అధ్యక్షులు గయాజుద్దీన్. ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రాషాధ్. నజ్జు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల డీపీఆర్ఓగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మణ్ కుమార్

జగిత్యాల, జూన్ 22 (సూర్య వాసవం) : జగిత్యాల జిల్లా పిఆర్ఓ గా విధులు నిర్వహించిన భీమ్ కుమార్ ఇటీవల బదిలీ కావడంతో ఆయన స్థానంలో కరీంనగర్ అసిస్టెంట్ డైరెక్టర్ గా వ్యవహరిస్తున్న జి. లక్ష్మణ్ కుమార్ కు అదనపు బాధ్యతలను అప్పగిస్తూ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. శనివారం ఆయన బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం ఇన్చార్జి డీపీఆర్ఓ లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో అధికారిక సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా మిత్రులకు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, అధికారిక సమాచారాన్ని పాత్రికేయులకు చేరవేయడంలో ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. సమాచార పౌర సంబంధాల శాఖ పనితీరును మరింత మెరుగు పరిచేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం

సిద్దిపేట జూన్ 22 (సూర్య వాస్తవం) : ఆగస్టు 15 లోపు రైతు రుణమాఫీకి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్టుగానే కేబినెట్ మీటింగ్ లో రైతు రుణమాఫీ అమలు కు సంబంధించి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గత టీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో చాలామంది రైతులు రుణమాఫీ కాక నష్టపోయారు పూర్తిస్థాయి రుణమాఫీ చేయడంలో గత ప్రభుత్వం విఫలమైందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి అన్నారు. గత ఎంపీ ఎన్నికలలో తెలంగాణలోని దేవుళ్ళ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి రైతులకు రుణమాఫీ చేసి తీరుతామని హామీ ఇచ్చారు ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ చేయడానికి సర్వం సిద్ధం చేసుకుంటున్నారని తెలంగాణ రైతాంగానికి సంక్షేమ పాలన అందించే ప్రజా ప్రభుత్వంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిందని రైతుల కష్టాన్ని గుర్తించిన ప్రభుత్వంగా రైతుల కోసం నూతన సంస్కరణలు చేయడం కోసం ప్రత్యేక కార్యచరణ కూడా రూపొందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పటం శుభ పరిణామని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఇక ప్రతి రైతు గౌరవంగా హుందాతనంగా జీవిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ని రక్షించండి సారు

పరవాడ జూన్ 22 (సూర్య వాస్తవం) : విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ని అన్ని విధాల పరిరక్షించాలని కంపెనీకి వర్కింగ్ కాపిటల్ పదివేల కోట్ల రూపాయలు సమకూర్చాలని కేంద్ర ఉక్కు పరిశ్రమ శాఖ మాత్యులు శ్రీనివాస వర్మ ని భీమవరంలో ఐఎన్టిసి ప్రతినిధి బృందం కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. విశాఖపట్నం ఒకప్పుడు సైల్లో ఉండేది తర్వాత 1982లో విడదీసి విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేశారు అని అన్నారు అలా ఏర్పాటు చేసినప్పుడు సైల్ లో ఉన్న సదుపాయాలని అన్నిటిని స్టీల్ ప్లాంట్లో కొనసాగిస్తామని అప్పటి ప్రభుత్వం చెప్పింది అని చెప్పారని కానీ నేటి వరకు ఐరన్ వర్ మాయిన్స్ అనేది కేటాయించకపోవడం వల్ల ఉత్పత్తి చేయడానికి చాలా ఎక్కువ కాస్ట్ అయ్యే పరిస్థితి ఏర్పడుతుందని కంపెనీ ఆర్థికంగా ముందుకు పోవాలన్న తక్షణమే విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ని సైల్‌లో విలీనం చేయాలని అలానే ఎంప్లాయిస్ తక్కువకి సిబ్బందితో ఎక్కువ ఉత్పత్తి చేసి ఈ కంపెనీ కోసం శ్రమిస్తున్నారని వెంటనే వేతన ఒప్పందం అమలు చేయాలని కోరడం జరిగినది . వీటిపై మంత్రి శ్రీనివాస వర్మ సానుకూలంగా స్పందించి విశాఖ స్టీల్ ప్లాంట్‌ని అన్ని విధాలుగా ఆదుకుంటామని చెప్పారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయుకులు మంత్రి రాజశేఖర్,మంత్రి గిరి మరియు తదితరులు పాలొగొన్నారు.

## జనసేనానికి కలిసిన ఎమ్మిగనూరు ఇంఛార్జి రేఖగౌడ్



ఎమ్మిగనూరు జూన్ 22 (సూర్య వాస్తవం) : ఎమ్మిగనూరు పట్టణంలో జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీయం కొణిదల పవన్ కళ్యాణ్ ని శనివారం రోజున జనసేన పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంఛార్జి రేఖగౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలిపి నియోజకవర్గ పరిస్థితులను అధినేతకు వివరించినట్లు మీడియాకు తెలిపారు, ఎమ్మిగనూరులో అధికంగా అన్ని వర్గాల ప్రజలు చేనేత రంగాన్ని నమ్ముకున్నారని నేత కార్మికులను అన్ని విధాలుగా ఆదుకోవాలని అలాగే నియోజకవర్గ పరిధిలోనీ చాలా గ్రామాల్లో దశాబ్దాలుగా నెలకొన్న త్రాగునీరు మరియు సాగునీటి సమస్య తీవ్రంగా ఉందని శాశ్వత పరిష్కారం కోసం అన్ని విధాలుగా ఆదుకోవాలని డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ ను కోరినట్లు జనసేన పార్టీ ఇంఛార్జి రేఖగౌడ్ తెలిపారు, సానుకూలంగా స్పందించిన పవన్ ఎంతో నమ్మకంతో ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని భారీ విజయంతో గెలిపించారని వారు ఎదుర్కొనే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కారం కోసం పనిచేస్తే తమ సహకారం ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారని రేఖగౌడ్ తెలిపారు,అలాగే జిల్లాల వారీగా జనసేన అధ్యక్షులు త్వరలోనే కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్థారని చెప్పడం జరిగిందన్నారు, మొదటగా రాయలసీమ జిల్లాల నుంచే సమావేశలను ప్రారంభించేలా ప్రతి నియోజకవర్గ జనసేన నాయకులను క్రియాశీలక కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించే వరకు పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా నిలబడాలని కష్టపడి పనిచేసిన ప్రతి జన సైనికుడికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని జనసేన అధినేత డిప్యూటీ సీయం పవన్ సూచించినట్లు రేఖగౌడ్ తెలిపారు.

## నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్పీను కలిసిన జడ్పీ చైర్పర్సన్

జగిత్యాల,జూన్ 22 (సూర్య వాస్తవం) :జగిత్యాల జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అశోక్ కుమార్ ను జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత –సురేష్ స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.. జిల్లాలో శాంతి భద్రతలను కాపాడే దిశలో ప్రజలతో మమేకమై ప్రత్యేకమైన మార్పు తీసుకురావాలని ఎస్పీ ని కోరారు.జిల్లాలో గంజాయి సరఫరాను అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకొని పిల్లలను మాదకద్రవ్యాలకు బానిసలు కాకుండా కాపాడాలని ఎస్పీ ని ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ కోరారు.

## రేవంత్ రెడ్డి బీజేపీకి ద్వారాలు తెరుస్తున్నారు

హైదరాబాద్ జూన్ 22 (సూర్య వాస్తవం) : ఇతర పార్టీల ఎమ్మెల్యేలను చేర్చుకోవడం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి బీజేపీకి ద్వారాలు తెరుస్తున్నారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. కోరుట్లలో ఆయన శనివారం మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేతలు ఇచ్చినవన్నీ మోసపూరిత వాగ్దానాలేనని విమర్శించారు. బెదిరించడం, సాయంత్రానికి డబ్బులు వసూలు చేసి సెటిల్మెంట్లు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు.ముమ్మందు తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతారాహిత్యంగా పాలన చేస్తోందని విమర్శించారు.

# మంత్రి నారా లోకేష్‌ని కలిసిన పరిటాల శ్రీరామ్

- నారా లోకేష్ విద్య, ఐటీ శాఖలకు వన్నె తెస్తారు
- ఆయన ఓవైపు మంత్రిగా, మరోవైపు పార్టీని సమర్థవంతంగా నడిపిస్తారు
- ధర్మవరం టిడిపి ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ వ్యాఖ్యలు
- లోకేష్ కు సన్మానం చేసే ప్రయత్నం చేయగా.. ఆయనే తిరిగి పరిటాల శ్రీరామ్ కు సన్మానం

అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) : మంత్రి నారా లోకేష్ కు కేటాయించిన విద్య.. ఐటీ.. ఎలక్ట్రానిక్స్.. ఆర్టీజీ శాఖలకు వన్నె తెచ్చే విధంగా ఆయన పని చేస్తారని ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు. మంగళగిరిలోని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ ని కలిశారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో లోకేష్ కు సన్మానం చేసేందుకు పరిటాల శ్రీరామ్ శాలువా కప్పేందుకు ప్రయత్నించగా.. లోకేష్ తిరిగి పరిటాల శ్రీరామ్ కే శాలువా కప్పి సన్మానించారు. అనంతరం రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గాలకు సంబంధించిన పలు అంశాల గురించి చర్చించారు. రెండు నియోజకవర్గాల్లో మంచి మెజార్టీ రావడం పై లోకేష్ అభినందించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్




మాట్లాడుతూ గత టిడిపి హయాంలో నారా లోకేష్ మంత్రిగా పనిచేస్తున్నప్పుడు.. రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. ప్రస్తుతం కీలకమైన విద్య ఐటీ శాఖలు నారా లోకేష్ కు అప్పగించడం శుభ పరిణామం అన్నారు. ఆయన విద్య, ఐటీ శాఖలో కీలక మార్పులు తీసుకొస్తారని.. కచ్చితంగా యువత భవిష్యత్తు మార్చే విధంగా అడుగులు వేస్తారని అన్నారు. మరోవైపు పార్టీని కూడా సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తారని... పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి లోకేష్ ఆధ్వర్యంలో న్యాయం జరుగుతుందని శ్రీరామ్ అన్నారు.

# వైసిపి ప్రభుత్వంలో ముస్లిమైనార్టీలకు శర గోపం

### -ఏ పి ఆర్ డి సి మాజీ స్టేట్ డైరెక్టర్ గండికోట గుల్జార్ భాష

రాజంపేట టౌన్, సూర్య వాస్తవం : న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ మంత్రి ఎం ఎం డి ఫరూక్ విజయవాడ యందలి సచివాలయంలో మంత్రిగా బాధ్యతలు చేపట్టడం జరిగింది...ఈ సందర్భంగా విదేశీ విద్యా కానుక పథకానికి ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టడం మన భారతదేశానికి గర్వకారణమని రాజంపేట తెలుగుదేశం పార్టీ మాజీ స్టేట్ డైరెక్టర్ రోడ్లు భవనాల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ గండికోట గుల్జార్ భాష ఇది సంతోషదగ్గ పరిణామం అని అన్నారు...ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీలు చదువుకోకుండా వారి శాతము చదువుకున్న వారిలో చాలా తక్కువ



నారా చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం 2014 ఏర్పాటు చేసినప్పుడు విదేశీ విద్యా కానుకను అవలంబించన్నారు.. ఈ పాలసీ గత వైయస్సార్ ప్రభుత్వము ఈ పథకాన్ని తూట్లు పొడిచింది., అన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం విజయ దుందుభి మురగించిందన్నారు ..తెలుగు దేశం పార్టీ తరపున గెలిచిన ఎన్ఎండి ఫరూక్ కు మంత్రి అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలియజేశారు ..ఈ సందర్భంగా మినిస్టర్ ఫరూక్ మాట్లాడుతూ విదేశీ విద్యా కానుక ని ఏపీజే అబ్దుల్ కలాం పేరు పెట్టడం జరిగిందని ఈ సందర్భంగా ఆ మహనీయుడి సేవలను మంత్రి కొనియాడరడం మహా శాతం అన్నారు.. అందువల్ల మైనార్టీల చదువులో అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి సంతోషదాయకమని గుల్జార్ భాష తెలియజేశారు..

# కన్నతండ్రే కాల యముడు అయ్యాడు

- నార్పల్లో చిన్నారి పావని హత్య చేసింది తండ్రే
- నా భార్యకు వివాహేతర సంబంధాలు ఉన్నాయి
- పావని కూడా నాకు పుట్టలేదనిపిస్తుంది
- నా భార్య ఆధిపత్యాన్ని సహించలేకపోయా
- పోలీస్ విచారణలో పావని తండ్రి గణేష్




నార్పల సూర్య వాస్తవం: కన్నతండ్రి కన్న కూతుర్ని కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రి ఆ పాప పాలిట కాలయముడు గా మారి కడతేర్చిన వైనం. ఆరేళ్ల పసిపాపను హత్య చేసి, నార్పల బస్టాండ్ సమీపంలోని బావిలో పడేవేసిన సంఘటనశనివారం జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది.ఏకంగా జిల్లా ఎస్పీ గౌతమి శాలి మండల కేంద్రమైన నార్పలకు వచ్చి దర్యాప్తును స్వయంగా పర్యవేక్షించారు.పసిపాప పావనిని హత్య చేసింది ఆ అమ్మాయి తండ్రి గణేష్ గా పోలీస్ విచారణలో వెల్లడింది. దీంతో గణేష్ ని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారించగా చిన్నారి పావని తనకు పుట్టలేదని, తన భార్య వివాహేతర సంబంధంతో ఈ చిన్నారికి జన్మనిచ్చినట్లు గణేష్ అనుమానం వ్యక్తం చేశాడు. రోజురోజుకు అనుమానం



పెనుభూతమై ముక్కుపచ్చలారని పావనిని హత్య చేసినట్లు తెలుస్తుంది. తన భార్యకు ఇతరులతో వివాహేతర సంబంధం ఉందని గణేష్ పోలీస్ విచారణ లో తెలిపాడు.అదిగాక బడిలోచేర్పించే దగ్గర నుండి, ప్రతి విషయంలోనూ తన భార్య పెత్తనాన్ని సహించలేకపోయానని గణేష్ వివరించాడు. ఈనెల 20న నార్పల కొత్త బస్టాండ్ కాలనీ సమీపంలో పావని అంగడి కని వెళ్లి తిరిగి రాలేదని ఎవరో అగంతకులు ఎత్తుకుపోయినట్లు గణేష్ నార్పల పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయంపై ఎస్ఐ రాజశేఖర్ రెడ్డి, ఎస్పీ గౌతమి శాలిని డిఎస్పి వెంకట శివారెడ్డి, సింగనమల సీఐ శ్రీధర్ గౌడ్ ఆదేశాల మేరకు ప్రత్యేక బృందాల తో దర్యాప్తుకు పూనుకున్నాడు. ఈ దర్యాప్తులో భాగంగాపోలీసులు నార్పల లోని వ్యవసాయ బావులు ఇతర ప్రదేశాలను పరిశీలించే ప్రయత్నంలో భాగంగా నార్పల కొత్త బస్టాండ్ సమీపంలోఉన్న గుడ్ల బావి దగ్గర పావని తండ్రి గణేష్ శనివారం అనుమానంతో సంచరిస్తూ పోలీసులను చూచి పారిపోతుండడంతో నిందితున్ని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఈడిగా గణేష్ తన కూతుర్ని తానే బావిలో తోసి చంపి వేసినట్లు ఒప్పుకున్నట్లు విలేకరుల సమావేశంలో పోలీసులు వెల్లడించారు. నార్పలకు చెందిన ఈడిగ గణేష్ సోమలదొడ్డి గ్రామానికి చెందిన అమలతో వివాహం జరిగింది. మొదటి కూతురు పావని రెండోవాడు మగసంతానం. గణేష్ ట్రాక్టర్ డ్రైవర్ గా పనిచేసుకుంటూ జీవనం చేస్తున్నాడు. భార్యపై అనుమానంతో కూతురు పావనీ నీ అంబేద్కర్ కాలనీలోని బడి నుంచి గురువారం3.30గంటలకు తీసుకెళ్ళి బావిలో తోచివేసి పావని కనిపించలేదని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.దీంతో ఎస్పీ గౌతమి శాలి గురువారం రాత్రి స్వయంగా వచ్చిపావని కుటుంబసభ్యులతో మాట్లాడి భరోసా కల్పించారు.ఐతే శనివారం చిన్నారి పావని శవంగా బావిలో తేలడంతో తల్లి అమలతోపాటు బంధువులు కన్నీరు మున్నీరుగా విలపించారు.కేసును తెల్చడంలో ఎస్ఐ రాజశేఖరరెడ్డిని సిబ్బందిని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.గణేష్ కు తగిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ శ్రీధర్ గౌడ్ తెలిపారు.

# ప్రతి దేవాలయం మసీదు చర్చిలు వైద్య శిబిరాలుగా ప్రజలకు సేవ చేయాలి

హిందూపురం టౌన్ (సూర్య వాస్తవం) : హిందూపురంలో ఉచిత మెడికల్ క్యాంప్ హిందూ పురం త్యాగరాజనగర్ సీతారామాంజనేయ స్వామి దేవాలయం కళ్యాణ మండపంలో 22-06-2024 శనివారం ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటలవరకు సామాజిక సేవకుడు అఖిల భారత ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ అధ్యక్షతన సీతారామాంజనేయ స్వామి దేవాలయం మరియు కళ్యాణ మండపం హిందూపురం త్యాగరాజ నగర్లో కార్యక్రమం ఘనంగా జరిగింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథు లుగా యాగ క్షత్రియ సాధు చెట్టి సంఘం అధ్యక్షులు జేఈ. వెంకట స్వామి ఆర్య కటిక సంఘం నర్సోజీ రావు. బ్రాహ్మణ సంఘం కల్లూరు రాఘవేంద్ర రావు. ముస్లిం మత సంఘాలు ముతవల్లీ అన్సార్.ఉబెదుల్లా హుసేన్. ఇదరీస్. మౌలానా రిజాఉర్ రహమాన్. మౌలానా సాజిద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు సామాజిక సేవకుడు ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ సప్తగిరి మెడికల్ కాలేజీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల వారికి ధన్యవాదములు తెలుపుతూ ఇక ముందుకు కూడా మెడికల్ క్యాంపులు సామాజిక సేవలు కొనసాగించాలని సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి



చేశారు సప్తగిరి మెడికల్ కాలేజీ రీసెర్చ్ సెంటర్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల బెంగళూరు వైద్యులు దాదాపు 200 మంది ని దాదాపు ఐదు వేల రూపాయల ఎకో. ఈసీజీ.కార్డియా ఫిట్ నెస్. బీపీ షుగర్. రక్త పరీక్షలు ఉచితంగా నిర్వహించారు 20 మందిని బెంగళూరు సప్తగిరి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల ఇతర పరీక్షలకు రెఫర్ చేశారు. నాయి బ్రాహ్మణ సంఘం. మరియు పుర ప్రముఖులు సీతారామాంజనేయ స్వామి దేవాలయం కార్యవర్గం సప్తగిరి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల డాక్టర్లకు సిబ్బంది కి సన్మానించారు ఈ కార్యక్రమం నాయి బ్రాహ్మణ సంఘం పుర ప్రముఖులు సామాజిక సేవకులు పాల్గొని విజయవంతం చేశారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

# రాయలసీమ

## కడప, అనంతపురం, చిత్తూరు

## మండలంలోని ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరపీ పై అవగాహన కల్పిస్తున్న ఫిజియోథెరపిస్టులు

ఖాజీపేట, సూర్య వాస్తవం : మండల కేంద్రమైన ఖాజీపేట లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం రోజున హైదరాబాద్ కు చెందిన నిజాం ఫిజియో థెరపీ మెడికల్ క్యాంపుకు చెందిన ఫిజియోథెరపిస్టులు రమేష్ వెంకట రమణలు ఖాజీపేట మండలం





లోని అన్ని పాఠశాలల్లో ని ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరపీ గురించి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖాజీపేట మండలం విద్యా శాఖ అధికారులు నాగస్వర్ణ లత సత్య నాగరాజులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఫిజియోథెరపిస్టులు రమేష్ వెంకటరమణలు మాట్లాడుతూ తలనొప్పి మెడ నొప్పి వెన్నునొప్పి భుజాలు నొప్పి పెరాలసిస్ వంటి వాటికి ఎటువంటి వ్యాయామం అవసరమొ అంతేకాకుండా మొబైల్ వాడడం వలన జరిగే నష్టాలు గురించి అటువంటి విషయాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో భవిత కేంద్ర సిబ్బంది అనురాధ, నిర్మల, రాణి , సిఆర్పి ఆశీర్వాదం, ఎం ఆర్ సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమాచారం అందించడంలో చురుకైన పాత్ర పోషించారు

అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : పోలీసులు - మీడియా మధ్య వారధిగా ఉంటూ పోలీస్ శాఖ తరపున ఎప్పటికప్పుడు సమాచారం అందించడంలో పీ.ఆర్.ఓల పాత్ర కీలకమని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. పుట్టపర్తిలో పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో శనివారం ఏర్పాటు చేసిన అభినందన సభలో ఎస్పీ మాట్లాడారు. శ్రీ సత్యసాయి జిల్లా పోలీస్ శాఖ పీ.ఆర్.ఓగా పని చేస్తున్న వడ్డే వెంకటేష్ ఎన్నికల సమయంలో పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు విలేకరులకు చేరవేస్తూ సమర్థవంతంగా సేవలందించి పోలీస్ శాఖకు మంచి గుర్తింపు రావడంలో వెంకటేష్ కృషిని ఎస్పీ మాధవరెడ్డి ప్రత్యేకంగా ప్రశంసించారు. అభినందించారు. సేవలకు గుర్తింపుగా ప్రశంసాపత్రం అందజేశారు. మెమోంటో కూడా బహూకరించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు.




## ప్రత్యేక ప్రవేశ దర్శనం కొరకు దళారులను సంప్రదించొద్దు... భక్తులకు టీటీడీ విజ్ఞప్తి

తిరుమల, సూర్య వాస్తవం: శనివారం, కొన్ని వాట్సఅప్ గ్రూపులలో తిరుమల దర్శనానికి సంబంధించి అధిక ధరలకు ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లు పొంద వచ్చునని కొంతమంది వారి ఫోన్ నంబర్లతో కూడిన సమాచారం సర్కులేట్ అవుతున్నది.వాస్తవానికి శ్రీవారి ప్రత్యేక ప్రవేశ దర్శనానికి సంబంధించి టీటీడీ వెబ్సైట్ ద్వారానే కాకుండా వివిధ రాష్ట్రాలకు సంబంధించిన టూరిజం విభాగాలకు కొంత టికెట్ల కేటాయింపు జరిగింది. భక్తులు ఎవరైనా సంబంధిత టూరిజం ద్వారా ఈ టిక్కెట్లను పొందే సౌకర్యం ఉన్నది. టూరిజం ద్వారా రావాలి అనుకొనే భక్తులు, దళారీ ల ద్వారా కాకుండా నేరుగా రాష్ట్ర టూరిజం వెబ్సైట్ ద్వారా కూడా దర్శనం ప్యాకేజీ టికెట్స్ పొందే అవకాశం వుందని టీటీడీ తెలిపింది.అయితే కొందరు దళారులు అమాయకులను తాము సదరు టూరిజం వెబ్సైట్ ద్వారా మీకు టిక్కెట్లు బుక్ చేసి ఇస్తామని ఇందుకుగాను ధర ఎక్కువ అవుతుందని పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నట్టు మా దృష్టికి వచ్చింది.ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్ల బుకింగ్ లో అమాయకులైన భక్తులను మోసగిస్తున్న దళారులపై టిటిడి విజిలెన్స్ విభాగము కఠిన చర్యలు తీసుకుంటుందని అంతేకాకుండా ఇటువంటి దళారుల మాటి నమ్మి మోసపోవద్దని భక్తులకు టీటీడీ విజ్ఞప్తి చేసింది.

## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి తప్పిన ప్రమాదం

కడప బ్యూరో సూర్య వాస్తవం :మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కాన్వాయ్ లో వాహనాలు ఢీకొనడంతో తృటిలో ప్రమాదం తప్పింది. వైఎస్ జగన్ శనివారం కడప



విమానాశ్రయం నుంచి పులివెందులకు వెళ్ళుతుండగా రామరాజు పల్లి వద్ద కాన్వాయ్ లో వాహనాలు ఢీ కొన్నాయి. వాహన శ్రేణిలో ఇన్నోవా వాహనాన్ని ఫైర్ ఇంజన్ వాహనం ఢీకొంది. ఎవరికి గాయాలు కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. కాగా నేడు సొంత నియోజకవర్గం పులివెందుల పర్యటనకు ఆయన వెళ్తున్నారు. మూడు రోజులు అక్కడే ఉంటారు. రాయలసీమకు చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులు, ముఖ్య నేతలు, కార్యకర్తలతో సమావేశం అవుతారు. మరోవైపు శుక్రవారం అసెంబ్లీకి హాజరై ప్రమాణ స్వీకారం చేసిన జగన్మోహన్ రెడ్డి శనివారం జరిగిన స్పీకర్ ఎన్నికకు హాజరుకాకుండా పులివెందులకు విచ్చేశారు.

సూర్య వాస్తవం
ఆదివారం 23-06-2024

# ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను కలసిన కాణిపాకం దేవస్థానం ఆలయ సిబ్బంది



బంగారుపాళ్యం, సూర్య వాస్తవం: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు మాన్య నారా చంద్రబాబు నాయుడు ని వారి తనయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ ని విజయవాడ ఉండవల్లి



లోని క్యాంపు కార్యాలయం నందు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు, చిత్రపటం వేద ఆశీర్వాదం అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్, కాణిపాకం దేవస్థానం ఈ.వో వెంకటేశు, దేవస్థానం మాజీ చైర్మన్ ముని నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్, జిల్లా మండల ముఖ్య నాయకులు అర్చకులు వేద పండితులు, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# తాత్త్విక భేరి మోగించిన కె.వి. రమణా రెడ్డి


## – యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్

మైదుకూరు సూర్య వాస్తవం : తన స్వతంత్రమ్మైన విచారశక్తితో భగవంతుడు, ఓంకారము, ఆత్మ, ప్రజ్ఞానము, పరమాత్మ వంటి ఆధ్యాత్మిక పదాలకు కొత్త నిర్వచనం చెప్పి విద్వాన్ కె.వి. రమణారెడ్డి తాత్త్విక భేరి మోగించారని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ ఉద్ఘాటించారు. రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటి ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు, వైయస్సార్ జిల్లా రచయితల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో కడప సి.పి. బ్రౌన్ పరిశోధన కేంద్రంలో శనివారం ఉదయం 10 గంటలకు కె.వి. రమణారెడ్డి రచించిన 'ప్రజ్ఞాన ప్రకాశిక' పుస్తకావిష్కరణ సభకు ముఖ్య అతిథిగా మరియు ఆవిష్కర్తగా విచ్చేసిన చింతా సుధాకర్ మాట్లాడుతూ రమణారెడ్డి మొదట 'సాక్షాత్కారం' తర్వాత 'గీర్వాణితిలకం గీతాంజలి' రచించారని, ఇప్పుడాయన రచించిన 'ప్రజ్ఞాన ప్రకాశిక' జ్ఞాన పరిణతికి నిదర్శనంగా చెప్పవచ్చన్నారు. ఈ గ్రంథంలో ఆయన ద్వైత, అద్వైత, విశిష్టాద్వైతాలను కక్షుణ్ణంగా పరిశీలించి ఈ త్రిమతాల తాత్త్విక చింతనను చారిత్రిక దృక్పథంతో విశ్లేషించారన్నారు. సభాధ్యక్షులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మన దేశంలో ప్రారంభం నుండి ఆధ్యాత్మిక ప్రయాణంలో ఎక్కడెక్కడ తప్పటడుగు పడిందో, అసంఘతాలు ఎక్కడెక్కడ చోటుచేసుకున్నాయో అర్థవంతంగా ఆలోచించి అన్ని వాదాలను సమీక్షించి కాలంలో ఏ వాదం ఏ వాదానికి కారణమ్మైందో దేని ప్రభావంతో అది పుట్టుకొచ్చిందో మొదల్కైన విషయాలను రమణారెడ్డి నిష్పక్షపాతంగా విశ్లేషించారన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఆచార్య గురివిరెడ్డిగారి శివారెడ్డి మాట్లాడుతూ ఉపనిషత్తుల ద్వారా మనకు లభించిన మహత్తర తాత్త్విక వారసత్వాన్ని మానవాళి జీర్ణించుకుని, ఆదరించి, ఆచరించి ఉన్నట్లయితే మానవ జీవితం ధన్యమయ్యేదని రమణారెడ్డి చెప్పిన మాటలు అక్షర సత్యాలన్నారు. ఆచార్య మేడిపల్లి రవికుమార్ పుస్తకాన్ని సమీక్ష చేస్తూ ఈనాడు సామాజికుల నాల్కలపైన తరచుగా నలుగుతూ ఉన్న సనాతన ధర్మం, హైందవ ధర్మం, కర్మ సిద్ధాంతం వంటి అనేక అంశాలపై రమణారెడ్డి సుదీర్ఘ వివరణలు ఇచ్చారని అలాగే సాంఖ్యవాదం, ఆస్తికవాదం, నాస్తికవాదం, చార్వాకం, జైన బౌద్ధ మతాలు, శూన్యవాదం, ద్వైతాద్వైత విశిష్టాద్వైతాలు మొదల్కైన అంశాలను శాస్త్రీయంగా ఆలోచించి చక్కని వివరణ ఇచ్చారన్నారు. గజ్జల



అశోక్ రెడ్డి గీర్వాణితిలకం గీతాంజలి పుస్తకాన్ని పరిచయం చేస్తూ రవీంద్రనాథ ఠాగూరు బెంగాలీలో రాసిన గీతాంజలికి ఎన్ని అనువాదాలు, వ్యాఖ్యలు ఉన్నా రమణారెడ్డి తన గీర్వాణితిలకం గీతాంజలిలో రవీంద్రుని హృదయ భాషను ఆవిష్కరించరాని అలాగే పరమాత్మ ప్రేమతత్త్వాన్ని ప్రకృతిలో ప్రతిచోటా వెతికి పట్టుకునే ప్రయత్నం చేశాడని, ప్రకృతికి సంబంధించిన ఆధ్యాత్మిక సత్యాలను భారతీయ తాత్త్విక అంశాలకు అనుసంధానం చేస్తూ రాశారని అన్నారు. ఆచార్య నల్లపరెడ్డి ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ భౌతిక భావవాదాల సంఘర్షణ సమాజాన్ని ఎలా ప్రభావితం చేసిందో రమణారెడ్డి ఉద్బోధించారని అన్నారు. లయన్ కె. చిన్నప రెడ్డి మాట్లాడుతూ రామాయణంలో రాముడు ఉత్తమ మానవ విలువలకు, భాగవతంలో కృష్ణుడు ఉత్తమ జ్ఞానానికి నిర్దేశికులని రమణారెడ్డి చెప్పిన మాటలు అక్షరసత్యాలన్నారు. రచయిత కె.వి. రమణారెడ్డి స్పందిస్తూ ఆస్తికవాదానికి, అద్వైతవాదానికి ఎప్పుడూ పొత్తుకుదరదని, జ్ఞాన విషయంలో గానీ, మోక్ష విషయంలో గానీ రెండింటికీ సామ్యం లేదని ఆధ్యాత్మికంలో ఉండే జ్ఞానమంతా ఆత్మకు సంబంధించినదని అన్నారు. డా. భూతపురి గోపాలకృష్ణశాస్త్రి, డా. చింతకుంట శివారెడ్డి సభాసమన్వయం చేశారు. రచయిత రమణారెడ్డి దంపతులను సంస్థ సభ్యులు, బంధువులు, మిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి శంకర్, ఎ. రామాంజుల రెడ్డి, కల్లూరు బాల యల్లారెడ్డి, డా. వెల్లాల వేంకటేశ్వరాచారి, భూపతి రాయల్, ఆధ్మాత్మిక చింతనాపరులు, సాహితీవేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం పర్యటన షెడ్యూల్ ఖరారు



కుప్పం , సూర్య వాస్తవం :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండు రోజుల పాటు కుప్పం పర్యటనకు రానున్నారు. ఈనెల 25,26 తేదీలలో ముఖ్యమంత్రి కుప్పంలో పర్యటించనున్నారు. ఈమేరకు అధికారిక ప్రకటన సీఎంఓ కార్యాలయం నుంచి వెలువడింది. మొదటిరోజు పర్యటనలో భాగంగా తొలుత ముఖ్యమంత్రి చంద్రబాబు హెలికాప్టర్ ద్వారా స్థానిక పిఈఎస్ మెడికల్ కళాశాలకు 12:30 గంటలకు చేరుకుంటారు. అక్కడినుండి మధ్యాహ్నం కుప్పం చేరుకుని కుప్పంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ ను ప్రారంభిస్తారు. భోజన విరామం అనంతరం కుప్పం పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్దకు చేరుకుని అక్కడ స్థానికులను ఉద్దేశించి మాట్లాడుతారు. అనంతరం పిఈఎస్ మెడికల్ కళాశాల ఆడిటోరియంకు చేరుకుని అక్కడ జిల్లా, మరియు స్థానిక అధికారులతో సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కుప్పం ఆర్ అండ్ బి అతిథి భవనంలో కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ నేతలతో సమావేశం అవుతారు. రాత్రి 8 గంటలకు కుప్పం ఆర్ అండ్ బి అతిథి గృహం లోనే బస చేయనున్నారు. రెండో రోజు పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదయం 10 గంటలకు చిత్తూరు జిల్లా నేతలతో సమావేశమవుతారు. ఉదయం 11 గంటలకు స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించనున్నారు. అనంతరం 12 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శాంతిపురం మండలంలోని గుండె శెట్టిపల్లి వద్ద అసంపూర్తిగా ఉన్న హంద్రీనీవా కాలువను ముఖ్యమంత్రి చంద్రబాబు పరిశీలించి అధికార్లకు దిశా నిర్దేశం చేయనున్నారు. సాయంత్రం రెండు గంటల నుంచి నాలుగు గంటల వరకు నియోజకవర్గంలోని రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నేతలతో మరియు సమన్వయ కమిటీ క్లస్టర్ యూనిట్ బూత్ స్థాయి నేతలతోనూ పార్టీ సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీ అధ్యక్షులు, మండల అధ్యక్షులతో సమావేశం అవుతారు. సాయంత్రం నాలుగున్నర గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిఈఎస్ మెడికల్ కళాశాల హెలీపాడ్ నుండి బయలుదేరి అమరావతి వెళ్ళనున్నారు.

# మట్లిరాజుల కోటను సందర్శించిన హర్యానా, పంజాబ్ హై కోర్టు జడ్జిలు



సిద్దవటం సూర్య వాస్తవం: సిద్దవటం మట్లిరాజుల కోటలో శిల్పకళా సంపద అద్భుతంగా ఉందని హర్యానా హై కోర్టు జడ్జి జస్టిస్ సురేంద్ర గుప్తా, పంజాబ్ హై కోర్టు జడ్జి జస్టిస్ అంకిత లు తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటం మట్లిరాజుల కోటను శనివారం వారు కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మొదటి మండపం, దంకానగర్, రెండవ మండపం, దెబ్బతిన్న నంది విగ్రహం, బయల్పడిన శివలింగం, కామాక్షి గుడి, పరకోటలోని సయ్యద్ షా బిస్మిల్లా - షా - ఖాద్రి దర్గా, పెన్నానది ప్రవాహన్ని తిలకించారు. రాణి స్నానపు తొట్టి, రాణి మహల్, రాజ మహల్ వంటివి సందర్శించారు. కోటలో కట్టడాలు నాటి రాజుల పరిపాలనకు చిహ్నంగా నిలిచిందన్నారు. ప్రభుత్వం పురాతత్వ కట్టడాలను పరిరక్షించాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప జిల్లా కోర్టు సిబ్బంది, సిద్దవటం కోర్టు సిబ్బంది, పోలీసులు, కోట సిబ్బంది పాల్గొన్నారు. కంగా కలిసి స్వామివారి శేష వస్త్రం తీర్థప్రసాదాలు, చిత్రపటం వేద ఆశీర్వాదం అందజేసిన పూతలపట్టు శాసనసభ్యులు కలికిరి మురళీమోహన్, కాణిపాకం దేవస్థానం ఈ.వో వెంకటేశు, దేవస్థానం మాజీ చైర్మన్ ముని నాయుడు, కాణిపాకం మాజీ సర్పంచ్ మధుసూదన్, జిల్లా మండల ముఖ్య నాయకులు అర్చకులు వేద పండితులు, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ముక్కు తీర్చుకున్న టిడిపి మైనార్టీ నాయకులు

## – కళియర్ షరీఫ్ సాబీర్ పియా దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైనం....



అనంతపురం క్రైం (సూర్య వాస్తవం) : ఉత్తరఖండ్లోని కళియర్ షరీఫ్ సాబీర్ పియా దర్గాలో శనివారం అనంతపురం తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు సాలార్ భాష , టిడిపి మైనార్టీ నాయకులు ఐ ఎం ఎం మహబూబ్ బాషా తన మొక్కు తీర్చుకున్నారు. వారు కోరుకున్న విధంగా ఆంధ్రప్రదేశ్ సీఎం గా నారా చంద్రబాబునాయుడు ,అనంతపురం అర్బన్ ఎమ్మెల్యేగా దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం ఎంపీగా అంబికా లక్ష్మీనారాయణ గెలుపొందడంతో దర్గాకు వెళ్లి ఈ ముక్కు చెల్లించినట్లు ఆయన పేర్కొన్నారు.

# తెలుగుదేశం పార్టీ యువ కెరటం - సయ్యద్ మెహతాజ్ బేగం

## –తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి



రైల్వే కోడూరు (సూర్య వాస్తవం) ముస్లింలు సమాజంలో మహిళలు బయటకి రావడమే గొప్ప అలాంటిది తన ముస్లిం సమాజానికి జరుగుతున్న అన్యాయాన్ని చూసి తట్టుకోలేక ప్రశ్నించడానికి తమకు రావాల్సిన హక్కులను సాధించుకోవడానికి తన గళం నలుగురికి వినిపించడానికి ఉన్న అసమానతలను బద్దలు ముందుకు సాగిన మైనారిటీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం.ఉమ్మడి కడప జిల్లాలో తనకంటూ పార్టీలో ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించి పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాలుపంచుకుంటూ అనునిత్యం సోషల్ మీడియాలో తమకు రావాల్సిన హక్కులను తమకు అందేలా ప్రభుత్వాన్ని నిలదీస్తూ ముస్లిం మహిళలకు ఆదర్శంగా నిలుస్తూ ముస్లిం సమాజాన్ని చైతన్య పరుస్తూ ముస్లిం సమాజంలో తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తూ, ముస్లింల యొక్క అభ్యున్నతి ఎదుగుదల కేవలం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అని ముస్లింలకు తెలియజేస్తూ, ముస్లింలను తెలుగుదేశం పార్టీ వైపు నడిపించే విధంగా అడుగులు వేస్తూ, ఒక భార్యగా ఒక తల్లిగా తన బాధ్యతను నిర్వహిస్తూ అదే విధంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తగా కూడా పార్టీ కోసం శ్రమిస్తూ. 2024 తెలుగుదేశం పార్టీలో తనవంతు కృషి చేసి గెలుపే ధ్యేయంగా ఇటు ప్రజాక్షేత్రంలో కానీ ఆటు సోషల్ మీడియాలో కానీ తన గళాన్ని వినిపించి నలుగురికి ఆదర్శంగా నిలిచిన మైనారిటీ మహిళ యువ నాయకురాలు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదు: తులసిరెడ్డి



కడప బ్యూరో సూర్య వాస్తవం: బాపట్ల మండలం ఈపురుపాలెం పంచాయతీ సీతారాంపేటలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన అత్యాచారం దుర్ఘటన అమానుషమని, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని ఈ సంఘటన స్పష్టం చేస్తోందని కాంగ్రెస్ నేత తులసిరెడ్డి అన్నారు. శనివారం ఆయన వేంపల్లిలో మాట్లాడుతూ యువతిని విచక్షణారహితంగా కర్రలతో కొట్టి, ఒంటిపై నూలిపోగు లేకుండా చేసి అత్యాచారం చేసి చంపి రైల్వే ట్రాక్ వద్ద పడేయడం బాధాకరమని ఆవేదన చెందారు. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేదని, అసాంఘిక శక్తులు పెట్రేగిపోతున్నాయన్నారు. వాటిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలని కోరారు.

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గా ఎన్నికైన మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే చింతకాయల



కడప సూర్య వాస్తవం ప్రతినిధి :మంగళగిరి లో రాష్ట్ర శాసనసభ స్పీకర్ గా ఎన్నికైన చింతకాయల అయ్యన్నపాత్రుడు ను కలిసి అరిపుల్లా శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు అరిపుల్లా ను అభినందించారు.అందరూ కలిసికట్టుగా గా పనిచేసినందున ఆంధ్రప్రదేశ్ చరిత్ర లోనే ఇంతటి ఘన విజయం వచ్చిందని పేర్కొన్నారు ఈ సందర్భంగా అరిపుల్లా మాట్లాడుతూ తెలుగుదేశం ఆవిర్భావం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్న పాత్రుడు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఐదు సార్లు రాష్ట్ర మంత్రిగా, ఒకసారి పార్లమెంట్ సభ్యునిగా రాష్ట్రంలో సీనియర్ రాజకీయ నేతగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు ఆయన అనుభవం సమర్థత చూసి కష్టకాలంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే స్పీకర్ పదవి ఎంతో పవిత్రమైనదిగా భావించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయనకు అవకాశం కల్పించారని పేర్కొన్నారు స్పీకర్ పదవికే అయ్యన్నపాత్రుడు వన్నె తెస్తారని ఆయన తెలిపారు అరిపుల్లా తో పాటు స్థానిక ఖురేషి సంక్షేమ సంఘము కార్యకర్తలు వున్నారు.

# దోచుకుంటున్న కార్పొరేట్ స్కూల్ ల పైన చర్యలు తీసుకోవాలి

## –ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు ఉల్లికల్లు రమణ పిలుపు



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : చైతన్య విద్య సంస్థల పై నిర్వహించే బైక్ ర్యాలీ విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఉల్లికల్లు రమణ. అనంతపురం జిల్లాలో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యవస్థలలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు తుంగలోకి తొక్కి ఇష్టానుసారంగా పుస్తకాల పేరుతో, అడ్మిషన్ల పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పదుతున్నాయని కొత్త కొత్త కోర్సుల పేరుతో అధిక ఫీజులు వసూలు చేయడం జరుగుతుందని అటువంటి విద్యాసంస్థల పైన ఏపీ ఎమ్మార్పీఎస్, విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో అనేకసార్లు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. కనుక ఈ నెల 24వ సోమవారం రోజున ఏపీ ఎమ్మార్పీఎస్ , విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చైతన్య స్కూల్ ల పైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను ప్రజా సంఘాలు, విద్యార్థి యువజన సంఘంలు , మేధావులు కలుపుకొని అంబేద్కర్ విగ్రహం నుంచి కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించనున్నామని తెలిపారు. జిల్లా లో ఉన్నటువంటి అన్ని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని ఎమ ఉల్లికల్లు రమణ పిలుపునిచ్చారు.

# సినిమా

## కల్కిలో విజయ్ దేవరకొండ కూడా ఉన్నాడా ?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఫ్యాన్స్‌తో పాటు మూవీ లవర్స్ అంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం కల్కి. ఈ సినిమా జూన్ 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. విడుదలకు ఇంకా 5 రోజులే ఉండడంతో ప్రమోషన్స్ గట్టిగా చేస్తున్నారు మేకర్స్. ఇప్పటికే టీజర్‌తో పాటు ట్రైలర్లు విడుదల చేయగా ఆకట్టుకున్నాయి. ఇదిలావుంటే శుక్రవారం రిలీజ్ ట్రైలర్ విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ యూట్యూబ్‌లో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. అయితే ఈ కొత్త ట్రైలర్‌లో మాళవికనాయర్‌ను చూపించి సర్‌ప్రైజ్ ఇచ్చారు మేకర్స్. ఇప్పుడు తాజాగా ఈ మూవీకి సంబంధించి ఒక సాలిడ్ రూమర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ నటిస్తున్నట్లు తెలుస్తుంది. అశ్వత్థామ(కుంజరం)ను ఎదుర్కోనే పాత్రలో విజయ్ కనిపించబోతున్నట్లు నెట్టింట వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై మేకర్స్ ఎటువంటి క్లారిటీ ఇవ్వలేదు.

## నక్కిన దర్శకత్వంలో సందీప్ కిషన్



దర్శకుడు నక్కిన త్రినాథ రావు, రచయిత బెజవాడ ప్రసన్న కుమార్ మళ్ళీ చేతులు కలిపి ఒక సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తుండగా, ఇంకొక ప్రధాన పాత్రలో రావు రమేష్ నటిస్తున్నారు. రీతు వర్మ, అన్షు అంబానీ లు సందీప్, రావు రమేష్ పక్కన జోడీగా నటిస్తున్నారు. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పుడు హైదరాబాదులో అవుతోంది. ఇందులో సందీప్ కిషన్, రీతు వర్మ, అన్షు అంబానీ, ఇంకా మరికొంతమంది ఆర్టిస్టులు వున్నారని కూడా తెలిసింది. అయితే ఈ సినిమాకి ఇంతవరకు ఎటువంటి టైటిల్ పెట్టలేదు, ఈ సినిమా అధికారికంగా ప్రకటించినప్పుడు కేవలం  అని మాత్రమే అన్నారు. అయితే ఇప్పుడు ఈ సినిమాకి టైటిల్ ఖరారు అయినట్టుగా తెలుస్తోంది. ఇంతకు ముందు నక్కిన త్రినాథ రావు, రవి తేజ కాంబినేషన్ లో 'ధమాకా' సినిమా విజయవంతమై రూ.100 కోట్లకి పైగా కలెక్టు చేసిందని తెలుసు కదా. ఇప్పుడు ఈ సందీప్ కిషన్ సినిమాకి కూడా అలాంటి టైటిల్ ఉంటే బాగుంటుంది అని నక్కిన త్రినాథ రావు, బెజవాడ ప్రసన్న కుమార్ ఇద్దరూ అనుకున్నారు. అందుకే ఈ సినిమాకి 'మజాకా' అని టైటిల్ పెడుతున్నట్టుగా తెలిసింది. ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ప్రకటించలేదు, కానీ కొన్ని రోజుల్లో ఈ సినిమా టైటిల్ రెవీల్ చెయ్యొచ్చు అని తెలిసింది. రాజేష్ దండ ఈ సినిమాకి నిర్మాత.

## చిరంజీవి చెల్లిగా నటించిన హీరోయిన్.. గుర్తుపట్టగలరా..?



సినీ పరిశ్రమలో గుర్తింపు రావాలంటే అందం, అభినయం మాత్రమే కాదు అదృష్టం కూడా ఉండాల్సిందే. ఫిల్మ్ బ్యాగ్రౌండ్ ఫ్యామిలీ నుంచి ఇండస్ట్రీలోకి అడుగుపెట్టినా అంతగా పాపులర్ మాత్రం కాలేరు కొంతమంది. నటిగా ప్రశంసలు అందుకున్నా.. మంత్రముగ్దులను చేసే అందమైన రూపమైన హీరోయిన్‌గా అవకాశాలు తక్కువగా వస్తుంటాయి. అందులో ఈ హీరోయిన్ ఒకరు. పైన ఫోటోను చూశారు కదా.. నిశీధిని అల్లేసుకున్నట్లు కనిపిస్తున్న ఆ వయ్యారి దక్షిణాది ప్రేక్షకులకు సుపరిచితమే. కథానాయికగా అంతగా పాపులర్ కాలేదు.. కానీ ఓ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి చెల్లిగా కనిపించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఇంతకీ ఆ ముద్దుగుమ్మ ఎవరో తెలుసా.. ? తనే హీరోయిన్ తాన్యా రవిచంద్రన్. ప్రముఖ నటుడు రవిచంద్రన్ మనవరాలు. ఆయన వారసత్వంతోనే సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది తాన్యా. చిరంజీవి నటించిన గాడ్ ఫాదర్ చిత్రంలో నయనతార చెల్లిగా కనిపించింది. పాలే విల్లయతేవా సినిమాతో హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమైంది. 2017లో విడుదలైన ఈ సినిమాకు మంచి రెస్పాన్స్ వచ్చింది. అలాగే కథానాయికగా తాన్యాకు పాపులారిటీని తీసుకువచ్చింది. ఆ తర్వాత ఈ వయ్యారికి బృందావనం, కరుప్పన్, నెంచుకు నీతి, మాయోన్, అఖిలన్ వంటి హిట్ చిత్రాల్లో ఆఫర్ వచ్చింది. ఇక కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి నటించిన కరుప్పన్ సినిమాలో హీరోయిన్‌గా నటించిన క్రేజ్ సొంతం చేసుకుంది. అయితే తాన్యాకు ఊహించిన స్థాయిలో అవకాశాలు రాలేదు. ఓవైపు సినిమాల్లో హీరోయిన్‌గా నటిస్తున్న ఈ బ్యూటీ తెలుగులో మాత్రం సైడ్ క్యారెక్టర్స్ పోషించింది. ఇటీవలే రసవాది సినిమాతో అడియన్స్ ముందుకు వచ్చింది. ఇన్నాళ్లు హోమ్లీగా కనిపించిన తాన్యా.. ఇప్పుడు నెట్టింట గ్లామర్ లిమిట్స్ చెరిపేసింది. ఇప్పుడిప్పుడే మోడ్రన్ లుక్ లో గ్లామర్ ఫోజులతో ఫాలోవర్స్ మతిపోగొట్టేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన బ్లాక్ అండ్ వైట్ ఫోటోస్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. దీంతో అవకాశాల కోసమే ఇప్పుడు తాన్యా గ్లామర్ డోస్ పెంచిందని తెలుస్తోంది.

# ఆరోగ్యం

## అందమైన, ఆరోగ్యకరమైన హెయిర్ కోసం బ్లాక్ టీ..!



ఈ రోజుల్లో నెరిసిన జుట్టు సమస్య సర్వసాధారణం. చెడు ఆహారపు అలవాట్లు, కాలుష్యం, అస్తవ్యస్థ జీవనశైలి కారణంగా చిన్న వయస్సులోనే జుట్టు తెల్లగా మారుతుంది. తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చేందుకు చాలా మంది డై, హెయిర్ కలర్ లాంటివి వాడుతుంటారు. అయితే, వాటిలో హానికరమైన రసాయనాలు ఉంటాయి. ఇది జుట్టును పాడు చేస్తుంది. జుట్టు రాలిపోయే సమస్య కూడా మరింత తీవ్రం అవుతుంది. అయితే బ్లాక్ టీతో హెయిర్ ప్రాబ్లమ్స్‌కు ఈజీగా చెక్ పెట్టొచ్చని మీకు తెలుసా? బ్లాక్ టీతో మీ జుట్టు అందంగా, ఆరోగ్యంగా మార్చుకోవచ్చు. ఇంతకీ ఈ బ్లాక్ టీని హెయిర్‌కు ఎలా ఉపయోగించాలి? దాని ద్వారా జుట్టుకు కలిగే ప్రయోజనాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా గ్రే హెయిర్‌ని నల్లగా మార్చుకోవాలంటే సహజసిద్ధమైన పదార్థాలనే వాడాలి. తెల్ల జుట్టును నేచురల్ గా డార్క్ చేయడానికి టీ పొడిని ఇలా వాడుకోవచ్చు. టానిక్ యాసిడ్ టీ ఆకులలో కనిపిస్తుంది. తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చేందుకు ఇది పనిచేస్తుంది. దీనిని ఉపయోగించడం వల్ల జుట్టు మృదువుగా, మెరిసేలా చేస్తుంది. తెల్ల జుట్టు నల్లగా మారాలంటే బ్లాక్ టీ మీ హెయిర్ కి బాగా అప్లై చేయండి.. దీని కోసం, 2 కప్పుల నీటిని తీసుకొని అందులో 4-5 స్పూన్ల టీ పొడిని కలపండి. ఇప్పుడు ఈ నీటిని బాగా మరిగించాలి. ఈ నీటిని మీ జుట్టుకు పట్టించి 30 నిమిషాలు అలాగే ఉంచండి. తరువాత, సాధారణ నీటితో జుట్టును శుభ్రం చేయండి. తెల్ల జుట్టు నల్లగా మారాలంటే బ్లాక్ టీని కాఫీతో కలిపి ఉపయోగించవచ్చు. ఇందుకోసం 2 కప్పుల నీళ్లు తీసుకుని అందులో 4 చెంచాల టీ పొడి, 2-3 చెంచాల కాఫీ పొడి వేసి బాగా మరిగించాలి. ఈ నీరు చల్లబడిన తర్వాత, బ్రష్ సహాయంతో మీ జుట్టుకు అప్లై చేయండి. సుమారు 1 గంట పాటు జుట్టు మీద ఉంచండి. తర్వాత జుట్టును నీటితో కడగాలి. తెల్ల జుట్టును సహజంగా నల్లగా మార్చడానికి, బ్లాక్ టీ, ఓమ గింజలను ఉపయోగించవచ్చు. దీని కోసం, 2 గ్లాసుల నీటిని వేడి చేయండి. దానికి 2 చెంచాల టీ పొడి, 2 చెంచాల ఓమక్కలు వేసి బాగా మరిగించాలి. ఈ నీళ్లలో 2 చెంచాల హెన్నా పౌడర్ వేసి బాగా కలపాలి.ఇప్పుడు దీన్ని మీ జుట్టుకు అప్లై చేసి సుమారు గంటసేపు అలాగే ఉంచాలి.తర్వాత మీ జుట్టును నీళ్లతో కడగాలి. తెల్ల వెంట్రుకలను నల్లగా మార్చేందుకు టీ ఆకుల వాడకం చాలా మేలు చేస్తుంది. కానీ మీకు దీనితో ఏదైనా సమస్య ఉంటే, నిపుణుడిని సంప్రదించండి.

## వీటిని రోజూ తింటే రోగాలను కొని తెచ్చుకున్నట్లే..

కరోనా వైరస్ వెలుగులోకి వచ్చిన తర్వాత డ్రై ఫ్రూట్స్ వినియోగం బాగా పెరిగింది. ముఖ్యంగా చలికాలంలో డ్రై ఫ్రూట్స్ ఎక్కువగా తినడం మొదలు పెట్టారు. అయితే వేసవి కాలం వచ్చిందంటే వాటిని తినడం మానేస్తారు. ఎండాకాలంలో డ్రై ఫ్రూట్స్ తింటే శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని భావించే వారు చాలా మంది ఉన్నారు. అయితే నిపుణులు భిన్నమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వీటి స్వభావం వేడి చేసే గుణం ఉన్నప్పటికీ ఎండాకాలంలో కూడా డ్రై ఫ్రూట్స్ తినవచ్చని అంటున్నారు. శ్రీ బాలాజీ యాక్షన్ మెడికల్ ఇనిస్టిట్యూట్ చీఫ్ డైటీషియన్ ప్రియా పాలివాల్ మాట్లాడుతూ డ్రై ఫ్రూట్స్ రోజూ తీసుకోవడం వల్ల మేలు జరుగుతుందని అంటున్నారు. వీటిల్లో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు, యాంటీ-ఆక్సిడెంట్లను అధికంగా కలిగి ఉంటాయి. ఇవి మీ శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. వీటిని వేసవిలో పరిమిత పరిమాణంలో తినవచ్చు. అయితే ఎంత ఇష్టమైనా సరే రోజూ తినకూడని డ్రై ఫ్రూట్స్ కొన్ని ఉన్నాయి. అవి ఏమిటో నిపుణుల చెప్పిన సలహాలు సూచనలు ఏమిటో తెలుసుకుందాం.. జీడిపప్పులో కేలరీలు, కొవ్వు చాలా ఎక్కువగా ఉంటుంది. వీటిని రోజూ తినడం వల్ల బరువు పెరుగుతారు. అదేవిధంగా బ్రెజిల్ నట్స్‌లో సెలీనియం పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది. సెలీనియం శరీరానికి మేలు చేసినప్పటికీ.. ప్రతిరోజూ వీటిని తీసుకోవడం వల్ల శరీరంలో సెలీనియం విషపూరితం కావచ్చు. ఇవి మాత్రమే కాదు హాజెల్ నట్స్, పైన్ గింజల్లో కూడా అధిక మొత్తంలో కేలరీలు, కొవ్వులు ఉన్నాయి. ఇవి బరువును పెంచుతాయి. వీటిని రోజూ తీసుకోవడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు కూడా ఎక్కువ. అత్తిపండ్లు, పిస్తాలు చాలా మంచి డ్రై ఫ్రూట్స్. ఇవి శరీరానికి శక్తిని ఇస్తాయి.. అయితే వీటిని క్రమం తప్పకుండా రోజూ తినొద్దు. ముఖ్యంగా వేసవిలో తినకూడదు. వీటిని రోజూ తినడం వల్ల మీ శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో ఈ డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి మంచివి అయినా సరే సాధారణ వినియోగాన్ని నివారించాలి. వీటిని పరిమిత పరిమాణంలో మాత్రమే తీసుకోవాలి. అదే సమయంలో ఏదైనా డ్రై ఫ్రూట్స్ తినడానికి ముందు వాటిని తినడం వలన అలెర్జీ వస్తుందో లేదో ముందుగా నిర్ధారించుకోవాల్సి ఉంటుంది.



# క్రీడలు

## బుమ్రాతో జాగ్రత్త.. బంగ్లాకు లారా హెచ్చరిక"




పొట్టి కప్‌ను నెగ్గాలంటే అన్ని విభాగాలూ బలంగా ఉండాలని భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. ప్రస్తుతం భారత్ జట్టులో బ్యాటింగ్, బౌలింగ్ ఆప్షన్లు ఎక్కువగా ఉన్నాయని.. సరైన తుది జట్టును ఎంపిక చేసుకుంటే కప్‌ను నెగ్గడం పెద్ద కష్టమేం కాదని తెలిపాడు. టీ20 ప్రపంచ కప్ సూపర్-8 పోరులో భాగంగా ఇవాళ బంగ్లాదేశ్‌తో టీమ్‌ఇండియా తలపడనుంది. ఈ క్రమంలో మంజ్రేకర్ కీలక సూచనలు చేశాడు. "భారత స్క్వాడ్‌లో స్పిన్నర్లు, పేసర్లకు కొదవేం లేదు. ఆప్షన్లు చాలా ఉన్నాయి. పిచ్ పరిస్థితిని బట్టి తుది జట్టు ఎంపిక ఉండాలి. ఇదేమీ పెద్ద సమస్య కాదని అనుకుంటున్నా. కానీ, ఎలాంటి జట్టుతో బరిలోకి దిగుతుందనేది ఆసక్తికరమే. ప్రతి ఒక్కరూ మంచి ఫామ్‌లోనే ఉన్నారనిపిస్తోంది. జట్టులోకి వచ్చే ప్లేయర్‌పై ఒత్తిడి ఉండటం సహజం. తన సత్తా ఏంటో బయటపెట్టాల్సిన అవసరం ఉంది. సరైన ఫైనల్  టీమ్‌తో బరిలోకి దిగితే ఛాంపియన్‌గా నిలుస్తాం" అని మంజ్రేకర్ తెలిపాడు. భారత జట్టులో జస్‌ప్రీత్ బుమ్రా ప్రభావం చాలా ఎక్కువగా ఉందని.. అతడి విషయంలో బంగ్లా అత్యంత జాగ్రత్తగా ఉండాలని మాజీ క్రికెటర్ బ్రియాన్ లారా  హెచ్చరించాడు. "బుమ్రా ప్రపంచస్థాయి ఉత్తమ బౌలర్. అతడిని మా జట్టు కోసం ఆడించేందుకు సిద్ధంగా ఉన్నాం. అవసరమైతే పాస్‌పోర్టు ఇస్తాం. అతడు అంగీకరిస్తే అందుకోసం ఏం చేయడానికైనా రెడీ అని గతంలోనే చెప్పా. ఈ సందర్భంగా బంగ్లాదేశ్‌ను ఒక విషయంలో హెచ్చరిస్తున్నా. మీరు భారత్‌పై పట్టు సాధించాలని భావిస్తే మాత్రం బుమ్రాతో పెట్టుకోవద్దు. అతడి జోలికెళ్తే మాత్రం ఓటమిని కొనితెచ్చుకున్నట్లే. ప్రత్యర్థి ఆటగాళ్లు, కెప్టెన్లు ఎవరైనా సరే బుమ్రాతో జాగ్రత్తగా ఉండాలని చెబుతారు. మెక్‌గ్రాత్, ఆంబ్రోస్, వసీమ్ అక్రమ్ వంటి గొప్ప పేసర్ల సరసన బుమ్రా చేరతాడు" అని లారా వ్యాఖ్యానించాడు.

## ఆంటిగ్వాలో నేను ఇలా.. రవిశాస్త్రి పోస్టు వైరల్



భారత మాజీ క్రికెటర్ రవిశాస్త్రి ప్రస్తుతం టీ20 ప్రపంచకప్‌లో కామెంటేటర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇవాళ ఆంటిగ్వాలోని వివ్ రిచర్డ్స్ మైదానంలో భారత్ - బంగ్లాదేశ్ జట్ల మధ్య సూపర్-8 పోరు జరగనుంది. అయితే, రవిశాస్త్రి లగేజీ ఇంకా ఆంటిగ్వా చేరుకోలేదు. దీంతో బాత్‌రోబ్‌ను ధరించిన అతడు.. టిఫిన్ చేస్తున్న ఇమేజ్‌ను తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశాడు. దానికి రవిశాస్త్రి  జోడించిన క్యాప్షన్ ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. "అద్భుతమైన ఆంటిగ్వాలో ఇప్పుడు నేను ధరించిన ఈ అవుట్‌ఫిట్‌తో డ్రగ్‌లార్డ్‌గా అనిపిస్తున్నా. బ్రేక్‌ఫాస్ట్‌ను ఆస్వాదిస్తున్నా. నా లగేజీ ఇంకా వేరే ప్రాంతం నుంచి ఇక్కడికి రాలేదు. త్వరలోనే వస్తుందని ఆశిస్తున్నా" అని రవిశాస్త్రి పోస్టు పెట్టాడు. లీగ్ స్టేజ్‌లో భారత్ మ్యాచులన్నీ న్యూయార్క్, ఫ్లోరిడా వేదికగా ఆడిన సంగతి తెలిసిందే. సూపర్-8లో అఫ్గాన్‌తో జరిగిన మ్యాచ్‌కు వేదిక బార్బడోస్. ఇప్పుడు బంగ్లాతో మ్యాచ్‌ను ఆంటిగ్వా మైదానంలో టీమ్‌ఇండియా ఆడనుంది. ఆంటిగ్వా పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. అయితే, స్పిన్నర్లకు సహకారం లభించడం ఖాయం. కాస్త కుదురుకుంటే భారీ స్కోరు చేసేందుకు అవకాశం ఉంది. దక్షిణాఫ్రికా-యూఎస్‌ఏ మ్యాచ్ ఇందుకు ఉదాహరణ. సఫారీల జట్టు నిర్దేశించిన 195 పరుగుల టార్గెట్‌ను ఛేదించే క్రమంలో యూఎస్‌ఏ దగ్గరగా వచ్చింది. ఒకదశలో దక్షిణాఫ్రికాకు ఓటమి భయం చూపించింది. అలాగే బౌలర్లూ రాణిస్తారనే దానికి బంగ్లా-ఆసీస్ మ్యాచ్ నిదర్శనం. ఇక్కడ బంగ్లాను 140 పరుగులకే ఆసీస్ బౌలర్లు కట్టడి చేయగలిగారు. కట్టుదిట్టమైన లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులేస్తే వికెట్లు తీయడం సులువే. ఏమాత్రం గతి తప్పినా బ్యాటర్ల దూకుడుకు బలి కావాల్సిందే. మన కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు భారత్-బంగ్లాదేశ్ మ్యాచ్ జరగనుంది. ఇప్పటికే అక్కడ చినుకులు పడుతున్నట్లు వాతావరణ శాఖ చెబుతోంది. బౌలర్లకు ఇంకాస్త సహకారం లభించే అవకాశం లేకపోలేదు.

## గంభీర్ గొప్ప ఫైటర్.. అతడిని తప్పుగా అర్థం చేసుకొన్నారు: అశ్విన్



భారత క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్ గా గౌతమ్ గంభీర్ రావడం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే బీసీసీఐ అతడిని ఇంటర్వ్యూ చేసిన సంగతి తెలిసిందే. అధికారికంగా ప్రకటించడమే తరువాయి అని క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో టీమ్‌ఇండియా సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్  గంభీర్‌పై ప్రశంసల వర్షం కురిపించాడు. అతడిని పోరాటయోధుడిగా అభివర్ణించాడు. అదే సమయంలో గంభీర్‌ను చాలామంది తప్పుగా అర్థం చేసుకున్నారని వ్యాఖ్యానించాడు. గంభీర్‌తో కలిసి తొలినాళ్లలో ఆడిన రోజులను అశ్విన్ గుర్తు చేసుకున్నాడు. "న్యూజిలాండ్‌తో 2012లో తొలిసారి నేను పూర్తిస్థాయి టెస్టు సిరీస్‌కు ఎంపికయ్యా. అంతకుముందు 2011 వరల్డ్‌కప్ ముందు రెండేళ్లపాటు కేవలం డ్రింక్స్‌ను మాత్రమే అందించా. కెరీర్ ఆరంభంలో నా ఆత్మవిశ్వాసం పెరగడంలో గంభీర్ కీలక పాత్ర పోషించాడు. తమిళనాడు నుంచి వచ్చినవారెవరూ కూడా అతడిలా నమ్మకం కలిగించలేదు. అతడి ప్రవర్తనను చాలామంది తప్పుగా అర్థం చేసుకున్నారు. గేమ్‌పై అతడికున్న అవగాహన అత్యుత్తమమైంది. గంభీర్ గొప్ప ఫైటర్. అయితే, మనకున్న అతిపెద్ద సమస్య ఏంటంటే ఎవరినైనా ఒక్కసారి హీరోగా చూశామా.. మిగతావారిని పట్టించుకోం. ఇదేమీ సినిమా కాదు. క్రికెట్‌లో ఆటుపోట్లు ఎక్కువ. ఇక్కడ ఎవరూ హీరోలు, విలన్లు ఉండరు. గంభీర్ విజయం కోసం అహర్నిశలు కష్టపడే వ్యక్తి. అతడిపై నాకు అపారమైన గౌరవం ఉంది" అని అశ్విన్ వ్యాఖ్యానించాడు.

# విజ్ఞానాన్ని మరింత పెంచడానికి న్యాయ అధికారుల వర్క్ షాపులు ఎంతగానో దోహదపడతాయి



ఏలూరు జూన్ 22 (సూర్య వాస్తవం) :చట్టాల పై న్యాయమూర్తులకు విజ్ఞానాన్ని మరింత పెంచడానికి న్యాయ అధికారుల వర్క్ షాపులు ఎంతగానో దోహదపడతాయని రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బి. కృష్ణమోహన్ తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశ మందిరంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తమ కుమార్ అధ్యక్షతన జిల్లాలోని న్యాయమూర్తులకు చట్టాలకు సంబంధించిన వివిధ అంశాలపై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు జడ్జి, పశ్చిమగోదావరి జిల్లా అడ్మినిస్ట్రేట్ జడ్జి బి. కృష్ణమోహన్ మరియు రాష్ట్ర హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఎవి శేషసాయి ఆధ్వర్యంలో న్యాయ అధికారుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బి. కృష్ణమోహన్ మాట్లాడుతూ న్యాయ అధికారులకు ప్రామిసరినోట్ దావాలలో అమలు,పిటీషన్(ఈపి) పైన చట్టాలపై స్థూలమైన, విధానపరమైన ఎప్పటికప్పుడు అవసరమని భావించే ఇతర అంశాలపైన న్యాయ విజ్ఞానంతో సన్నద్ధం చేయడానికి వర్క్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వర్క్ షాప్ నందు రిసోర్స్ పర్సన్ రిటైర్డ్ న్యాయమూర్తి మరియు ఎపిఎటి మాజీ చైర్మన్ వై.వి.రామకృష్ణ పాల్గొని ఎగ్జిబిషన్ ఆఫ్ డిగ్రీ ఫర్ ఎవిక్షన్ అండ్ డెలివరీ,డిటర్మినేషన్ అనే చట్టాలు ఎప్పటికప్పుడు మారుతున్న సవరణలపైన అవగాహన సదస్సులో న్యాయమూర్తులకు వివరించారు. తొలుత ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ అధికారుల వర్క్ షాప్ కు విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ కు ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తమ కుమార్,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె ఖాజావలి,ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయమూర్తులు,ఏలూరు బార్ అసోషియేషన్ సభ్యులు ఎ.విజయకుమార్, న్యాయవాదులు, తదితరులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ వర్క్ షాప్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయమూర్తులు పాల్గొన్నారు.






IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.